بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

వార పత్రిక

Weekly **BADAR** Qadian **Telugu**

సంపుటి 6

సంచిక 05

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**04 ఫిబ్రవరి 2021, 21 జమాది ఉస్సాని 1442 హి.ఖ, 04 తబ్లీఘ్ 1400 హి.శ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّھَا الَّذِیۡنَ اٰمَنُوۡا لَا تَتَّخِذُوا الۡکٰفِرِیۡنَ اَوۡلِیَآءَ مِنۡ دُوۡنِ الۡمُؤۡمِنِیۡنَ ؕ اَتُرِیۡدُوۡنَ اَنۡ تَجۡعَلُوۡا لِلّٰہِ عَلَیۡکُمۡ سُلۡطٰنًا مُّبِیۡنًا (النساء:145)

అనువాదం: ఓ విశ్వాసులారా! విశ్వాసులను విడిచి అవిశ్వాసులతో స్నేహము చేయకుడు. మీపై అల్లాహ్ నిందారోపణ చేయుటకు అవకాశము ఇవ్వదలిచితిరా?.

(నిసా: 145).

**అల్లాహ్! అల్లాహ్!! ఎంత గొప్ప విశిష్టత. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కారణముగా ఒక అసాధారణమైన విప్లవం, ఒక గొప్ప మార్పు చోటు చేసుకున్నది. దేవుని హక్కులు, దేవుని దాసుల హక్కులను రెండింటిని సరిసమానంగా ఆచరించ సాగారు. ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

వాస్తవమేమనగా సంస్కృతం వంటి భాషలు సుమారుగా అంతరించిపోయాయి. వాటిలో రచనలు చేయడం లేదు, సంభాషించుకోవడం లేదు. క్రైస్తవుల పరిస్థితి కూడ ఈ విధముగానే ఉన్నది. వారి ఇంజీల్ వారి మాతృభాషవైపు శ్రద్ధనే కల్పించడం లేదు. ..... అయినా కూడ ఇస్లాం పట్ల ఎందుకు ద్వేషాన్ని కల్గియున్నారనే విషయం ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది. ఇస్లాం ఆరాధ్యదైవం ఒక కల్పిత దైవం కాదు, అనాధిగా కొనసాగుతూ వస్తున్న సర్వాధికారి అయినా దైవం. ఆపై సందేశహరుల ముఖ్యోద్దేశము ఏమిటి? అని సందేశహరులను గూర్చి ఆలోచించండి.

మొదటి విషయమేమనగా, సందేశహరులు సమయానుకూలముగా అవతరిస్తుంటారు, ఆపై వారు తమ కర్తవ్యమును పూర్తిస్థాయిలో నెరవేర్చుతారు. కావున ఈ గౌరవం కూడ మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు గలదు. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన సమయంలో అరబ్ పరిస్థితులు ఎలా ఉన్నాయి? అనే విషయం ఎవరికి తెలియనివి కావు. పూర్తిగా మూర్ఖత్వపు జీవితాన్ని జీవించేవారు. తినడం, త్రాగడం కాకుండా మరేమి వారికి తెలిసేది కాదు. దేవుని హక్కులను గూర్చి గాని, దేవుని దాసుల హక్కులను గూర్చి గాని ఏ మాత్రం వారికి తెలియదు. అందుకే అల్లాహ్ తాలా వారి స్థితి గతులను ఈ విధముగా వర్ణించాడు: యఅకులూన కమా తఅకులుల్ అన్ఆము (ముహమ్మద్: 13) ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనల వలన యబీతూన లి రబ్బిహిం సుజ్జదన్ వ ఖియామన్ (ఫుర్ఖాన్:65) కి అనుగుణముగా మారిపోయారు. అనగా తమ దైవ స్మరణల కొరకు రాత్రివేళలో సజ్దాలు, నిలకడలు చేసేవారు. అల్లాహ్! అల్లాహ్!! ఎంత గొప్ప విశిష్టత. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కారణముగా ఒక అసాధారణమైన విప్లవం, ఒక గొప్ప మార్పు చోటు చేసుకున్నది. దేవుని హక్కులు, దేవుని దాసుల హక్కులను రెండింటిని సరిసమానంగా ఆచరించ సాగారు. మృత మాంసంను భుజించునట్టి ఒక మృత జాతిని ఒక గొప్ప ఉన్నత స్థాయి కల్గిన, పవిత్ర జాతిగా తీర్చిదిద్దినారు. రెండు రకాల విశిష్టతలే ఉంటాయి. ఒకటి విజ్ఞానం, రెండవది ఆచరణ. వారి ఆచరణ స్థాయి ఎలా ఉండేదనగా, యబీతూన లి రబ్బిహీం సుజ్జదన్ వ ఖియామ (ఫుర్ఖాన్: 65) విజ్ఞాన స్థాయి ఎలా ఉండేదనగా మాతృభాష వ్యాప్తి కొరకు ఒక అసాధారణ స్థాయిలో సాటి లేని విధముగా ఎన్నో రచనలు, ఎంతో కృషి చేశారు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 249).

**వాస్తవమే మనగా వ్యక్తిగతమైన, సమాజికపరమైన అభివృద్ధి కేవలం సత్కార్యములతో సాధ్యము కాదు. అది కేవలం సమయస్ఫూర్తితో చేయు పనులతోనే సాధ్యమవుతుంది.**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియ ల్లాహు తాలా అన్హు యూనూస్ అధ్యాయం 5వ సూక్తి లియజ్జియల్లజీన ఆమనూ వ అమిలూ స్వాలిహాతి బిల్ ఖిస్త్ ను వివరిస్తూ ఇలా తెలిపారు:

ఈ సూక్తిలో ఉపయోగించిన అమలే స్వాలిహ్ అనే పదంలో వ్యక్తిగతమైన, జాతి పరమైన అభివృద్ధిని గూర్చి ఒక గొప్ప విషయాన్ని తెలుపడం జరిగింది. సాధారణముగా ప్రజలు ఆ పదానికి సత్కార్యములు అని అనువాదం చేస్తుంటారు, కాని వాస్తవానికి ఆ పదం యొక్క అర్థం సత్కార్యము కాదు. ఆ పదానికి సద్గుణం, సమయస్ఫూర్తితో చేయు పనులు అని అర్థం. అనగా సత్కార్యములు మరియు సమయానికి అనుకూలమైన పనులు. ఉదాహరణకు ఒకవైపు జిహాద్‌కు కొరకు వెళ్ళుతూ మరోవైపు ఉపవాసం ఉన్నచో, ఉపవాసం ఉండడం పుణ్యకార్యమే అయినను జిహాద్ కొరకు వెళ్ళుతూ ఉపవాసం పాటించడం సబబు కాదు. ఈ కారణం వలనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక జిహాద్ సమయంలో ఈ విధముగా తెలిపారు: ఈ రోజు ఉపవాసం లేని వారు ఉపవాసం ఉన్న వారి కంటే ఎక్కువ పుణ్యంను సాధించుకున్నారు. ఎందుకనగా ఉపవాసులు ఉపవాసం ఉన్నందున వారు తమ గుడారములు ఏర్పాటు చేసుకోలేక పోయారు. ఉపవాసం లేని వారు వెంటనే తమ గుడారాలను ఏర్పాటు చేసుకున్నారు. వాస్తవమే మనగా వ్యక్తిగతమైన, సమాజికపరమైన అభివృద్ధి కేవలం సత్కార్యములతో సాధ్యము కాదు. అది కేవలం సమయస్ఫూర్తితో చేయు పనులతోనే సాధ్యమవుతుంది.

(తదుపరి సంచికలో చదువుము).

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వివిధ కథనములు:**

హజ్రత్ జైద్ బిన్ ఖాలిద్ జహ్నీ రజియల్లాహు తాలా అన్హు ఈ విధముగా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హుదేబియా ప్రాంతంలో ఫజర్ నమాజ్‌ను ఉదయం వర్షం కురువడం ఆగిన తరువాత చదువించారు. ఆ వర్షం రాత్రి నుండి కురుస్తూనే ఉన్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదువించిన తరువాత ప్రజల వైపు తిరుగుచూ "మీ సంరక్షకుడైన అల్లాహ్ ఏమి అన్నాడో మీకు తెలుసునా? అని" ప్రశ్నించారు. అందుకు అనుచరులు " అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స)కుయే బాగుగా తెలుసును " అని సమాధానం ఇచ్చారు. (అందుకు హుజూర్ (స) అనుచరులతో) అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు: ఈ రోజు ఉదయం నా దాసులలో కొందరు వ్యక్తులు నాకు విశ్వాసులైనారు, మరి కొందరు నాకు అవిశ్వాసులైనారు. ఎవరైతే అల్లాహ్ దయాను గ్రహం మరియు కరుణల వలన మనపై వర్షం కురిసింది అని భావించారో వారు నా విశ్వాసులై నారు. రాశిఫలాలకు అవిశ్వాసులైనారు. కాని ఎవరైతే ఫలాన ఫలాన రాశులు ప్రారంభం కావడం వలన వర్షం కురిసిందని భావించసాగారో వారు నాకు అవిశ్వాసులైనారు, రాశిఫలాలకు విశ్వాసులైనారు.

హజ్రత్ ఇబ్నే ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు ఈ విధముగా తెలిపారు: ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా బోధించారు: దైవ రహస్యములకు ఐదు తాళం చెవులు గలవు. వాటిని కేవలం అల్లాహ్‌యే ఎరుగును. రేపు ఏమి జరుగబోతుందో అనే విషయం ఎవరికి తెలియదు. ఎప్పుడు కరిణించబడునో ఎవరికి తెలియదు. మరుసటి రోజు ఏమి ఆర్జిస్తాము అనే విషయాన్ని కూడ ఏ ప్రాణికి తెలియదు. ఏ ప్రాంతంలో మరుణిస్తాము అనే విషయం కూడ ఏ ప్రాణికి తెలియదు. వర్షం ఎప్పుడు కురుస్తుంది అనే విషయం కూడ ఏ ప్రాణికి తెలియదు.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

لَا اِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ

(గత సంచిక తరువాత) హాఫీజాబాద్ మండలం, బట్టీ ఛట్టా నివాసి నూర్ అహ్మద్ ప్లేగ్ వ్యాధి నన్ను నాశనం చేయదని, అది మిర్జా సాహెబ్‌ను నాశనం చేయుటకు వచ్చిందని చాలా గర్వముగా మాట్లాడినాడు. ఆ తరువాత వారం గడువక ముందే అతడు మరణించాడు.

మౌల్వీ జైనులాబిదీన్ ఒక అహ్మదీతో పోటి పడ్డాడు. కొద్ది రోజుల తరువాత అతడు, అతని భార్య, అల్లుడు మొత్తం 70 మంది వరకు ప్లేగ్ వ్యాధి బారిన పడి మరణించారు.

హాఫిజ్ సుల్తాన్ సియాల్కోటి తన కుటుంబానికి చెందిన 9 నుండి 10 మందితో ప్లేగ్ వ్యాధి సోకి మరణించాడు.

హకీం ముహమ్మద్ షఫీ సియాల్కోటి అతని భార్య మరియు తల్లి, సోదరుడు అందరు ఒకరి తరువాత ఒకరు ప్లేగ్ వ్యాధివలన మరణించారు.

మిర్జా సర్దార్ బేగ్ సియల్కోటి తన దుర్భాషల మరియు గర్వం వలన ప్లేగు వ్యాధి బారిన పడ్డాడు.

చిరాఘ్‌దీన్ జమ్ము తన అహంకారముతో మరణించాడు.

మౌల్వీ ముహమ్మద్ అబుల్ హసన్ హుజూర్ (అ) వ్యతిరేకముగా ఒక పుస్తకాన్ని రచించాడు. ఇందులో అసత్యవాదికి వ్యతిరేకముగా దుఆ చేశాడు. చివరకు అతడు ప్లేగ్ వ్యాధి వలన మరణించాడు.

అబుల్ హసన్ అబ్దుల్ కరీం ఈ పుస్తకము రెండవ ఎడిషన్ ప్రచురించ దలచిన కారణముగా అతడు కూడ ప్లేగు వ్యాధి సోకి మరణించాడు.

అదే విధముగా ఒక వ్యక్తి ఫకీర్ మిర్జా దవామ్‌యాల్ జిల్లా జీహ్లమ్ నివాసి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు వ్యతిరేకముగా దుర్భాషలాడుతూ ఈ వ్రాత పూర్వక భవిష్యవాణి చేసినాడు.

"మిర్జా గులాం అహ్మద్ పరంపర 27 రంజాన్ 1321 వరకు అంతమగును మరియు బాధకరమైన అవమానాన్ని ఎదుర్కొనును. ఇది ప్రపంచము చూచును. "

ఈ భవిష్యవాణి 7 రంజాన్‌న వ్రాయబడింది. తదుపరి సంవత్సరము రంజాన్ వచ్చేవరకు అతని వీధిలో ప్లేగ్ వ్యాధి వ్యాపించింది. మొదలు అతని భార్య తరువాత అతడు ఫకీర్ మిర్జా అతి భయంకర ప్లేగు వ్యాధి బారిన పడి ఒక సంవత్సరము తరువాత రంజాన్ 7 అనగా 16 నవంబర్ 1904న నిరాశ మరియు అపజయాన్ని మూటగట్టుకొని ఈ లోకము నుండి వెళ్ళిపోయాడు.

హుజూర్(అ)తో పోటి పడిన ప్రతి ఒక్కరు హతమార్చబడినారు. హుజూర్ (అ) ప్లేగ్ వ్యాధి బారిన పడి మరణించాలని ఒక వ్యక్తి తమరికి వ్యతిరేకముగా దుఆ చేసి స్వయముగా అతడే ప్లేగ్ వ్యాధితో మరణించాడు.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 2 పుట 479-480)

పద్యము:-

నా సహాయం కొరకు నీవు ప్లేగ్ వ్యాధిని పంపినావు,
దానితో సత్య నిదర్శనాలు వెలుగులోకి వచ్చాయి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించిరి.

"చాలా ఆశ్చర్యము! నా విరోధులు ఇన్ని మార్లు అపజయాన్ని చవిచూచినను నా గురించి వారికి ఎప్పుడైనా ఈ వ్యక్తి పరోక్షముగా సహాయ పడు ఏదో శక్తి ఉంది. అది ప్రతి దాడి నుండి అతన్ని రక్షిస్తుందని అలోచన రాలేదా?. వారు దురదృష్టవంతులు కానట్లైతే వారి ప్రతి దాడి నుండి అల్లాహ్ నన్ను రక్షించాడు. అంతేగాకా నేను నిన్ను రక్షిస్తానని ముందే చెప్పేవాడు. ఇది వారి పట్ల గొప్ప అద్భుత కార్యం."(హఖీఖతుల్ వహి పుట 122)

మరోచోట ఇలా ఉపదేశించారు:

"ఇది వింతగా ఉంది. ఈ భేదాన్ని ఎవరైనా అర్థం చేసుకోగలరా?.వారి దృష్టిలో నేను అసత్యవాదిని. దజ్జాల్‌ను కాని పోటి సమయంలో వారే హంతమగుదురు. దేవుడు ఏమైనా పొరపాటు పడుతున్నాడా?. (నవూజ్ బిల్లాహి) అంత మంచి వారిని అల్లాహ్ ఎందుకు శిక్షిస్తున్నాడు. చనిపోతున్నారు, అవమానానికి గురి చేయబడుతున్నారు. " (హఖీఖతుల్ వహి పుట 227)

మరల ఇలా ఉపదేశించారు.

" ఈ దైవ సహాయం ఎందుకు అందించబడుతుందని వారిలో ఏ ఒక్కరు ఆలోచించరు. అసత్య వాదుల, ద్రోహుల, దజ్జాల్ల కొరకు పోటి సమయంలో దేవుడు విశ్వాపరులను, భక్తులను హతమార్చుతూ పోతాడా?,ఇవే నిదర్శనాలా?." (హఖీఖతుల్ వహి 51)

"కొంత మంది మౌల్వీల వలన కొన్ని ఆటంకములు ఎదురైనను, ప్రజలు నన్ను ఆదరించకూడదని విశ్వ ప్రయత్నం చేశారు. మక్కా నుండి ఫత్వాలు కూడ తెప్పించారు. దాదాపు రెండు వందల మంది మౌల్వీలు నేను అవిశ్వాసున్నని తీర్మానం చేశారు. హతమార్చదగిన వాడని తీర్మాణాలు ప్రచురించారు. కాని వారు అన్ని ప్రయత్నాలలో విఫలమైనారు. నేను చేస్తున్న ఈ కార్యము మానవ కార్యమైనచో నీవు వ్యతిరేకించవలసిన అవసరం లేకుండెను. నన్ను హతమార్చుటకు మీరు ఇంత కష్టపడవలసిన అవసరం లేకుండెను. ఆ భగవంతుడే నన్ను హతమార్చేవాడు. " (హఖీఖతుల్ వహి పుట 250-251)

1934లో ఇహ్‌రార్ జమాఅత్ పడగ విప్పింది. ఇహ్‌రార్ జమాఅత్ వ్యవస్థాపకులు సయ్యద్ అతావుల్లాహ్ షా బుఖారి, అహ్మదీయులను మసీహ్ గొర్రెలంటూ తిరస్కారభావంతో ఇలా అన్నాడు. అహ్మదియ్యత్‌ను రూపుమాపుటకు ఎందరో వచ్చారు. కాని ఇది ఆ చేతులతో నాశనం కావాలని దైవ అభీష్టమై ఉండెను. కాని దైవవిధి అనుసారముగా ఇహ్‌రార్ జమాఅత్ మరియు దాని వ్యవస్థాపకుడు భయంకర అంతమును గూర్చి చెప్పనక్కర్లలేదు. ప్రపంచమే దీనికి సాక్ష్యం. 1974వ సం॥లో మన పొరుగు దేశ ప్రధాన మంత్రి జుల్ఫికార్ అలి భుట్టో దౌర్భాగ్య పండితులను సంతోషపెట్టుట కొరకు పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో అహ్మదీయులను ముస్లిమేతరులుగా నిర్ధారించి ఇక నా కుర్చీని ఎవరు కదపలేరని భావించాడు. కాని కుక్క ఎప్పుడు కుక్క చావే చస్తుందనే నానుడి ప్రకారం ప్రపంచ ఏ శక్తి కూడ అతన్ని ఆ భయంకర శిక్ష నుండి కాపాడలేక పోయేను.

అతడు ఒక సైనిక నియంత, అతడు అహ్మదియ్యత్‌ను క్యాన్సర్‌తో పోల్చేవాడు. అతడు అహ్మదీయులను చాలా హింసించాడు. చివరికి అహ్మదియ్యా ఖిలాఫత్‌ను ప్రత్యక్షముగా నష్టపర్చాలనే దురుద్దేశంతో దుర్మార్గపు నిర్ణయాలు జారి చేసినాడు. కాని అల్లాహ్ తాలా మహత్వపూర్వకముగా నాలుగవ ఖలీఫా గారిని సురక్షితముగా లండన్ చేర్చినాడు. మరోవైపు ఈ కాలపు ఫిర్‌ఔన్ ముబాహిల వలన తన సైనికుల సమేతముగా అద్భుతమైన విమాన ప్రమాదానికి గురై అతని శరీరంలో ఏ ఒక్క భాగం కూడ గుర్తుపట్టని రీతిలో గాలిలో కలసి పోయింది. ఇదే సత్యము. ఆది నుండి కూడ ఫిర్‌ఔన్, హామాన్ లాంటి వారి అంతము ఇలానే జరుగుతు వస్తుంది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా ఉపదేశించారు. వారి పొరపాటు ఇది. నా వినాశనాన్ని కోరుట దురదృష్టం. దేవుడు స్వయముగా తన హస్తాలతో నాటిన వృక్షాన్ని నేను. నన్ను నాశనం చేయాలనుకునేవారు. ఖారూన్, యహూదా, ఇస్కర్‌యూతీ, మరియు అబూజహల్ వలే అంతమగుదురు. ఓ ప్రజలారా! మీరు నిశ్చయముగా అర్థం చేసుకోండి. అంతిమము వరకు నాకు సహాయపడు హస్తము నా వెంట గలదు. మీ పురుషులు, మీ స్త్రీలు, మీ యువకులు, మీ వృద్ధులు మరియు మి చిన్నవారు, మీ పెద్దవారుఅందరు కలసి మూకుమ్మడిగా నన్ను చంపడానికి దుఆ చేయండి. సజ్దాలు చేసి చేసి మీ ముక్కులు అరిగిపోయినా చేతులు తిమ్మిరి పట్టినా సరే అల్లాహ్ తాలా మీ దుఆలు అసలే స్వీకరించదు. అతడు తన లక్ష్యాన్ని సాధించే వరకు ఆగడు. (తోహఫ గోలడ్వియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట )

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ఉపదేశిస్తున్నారు.

" దేవుని ముందు పూర్తిగా మోకరిల్లుము. తద్వారా దుర్మార్గుని, క్రూరత్వం పూర్తిగా నాశనమగును. మనం మన రాత్రుల బాణాలను ప్రత్యేకించి వదిలినట్లేయితే అల్లాహ్ తాలా తప్పక అసాధారణ చిహ్నములు బహిర్గత పర్చును. మన దేవుడు సత్యవాగ్దానాలు చేయువాడు. హజ్రత్ మసీహ్ (అ) దావా కాలం నుండి నేటి వరకు వ్యతిరేక సుడిగాలులు వీస్తూనే ఉన్నాయి. ద్వితీయ ఖిలాఫత్ కాలంలో ఇహ్‌రార్‌లు ఖాదియాన్‌ను ఇటుకలతో ఇటుకను వాయించుదుమని హెచ్చరించారు. మరొకరు అధికార మధంతో అహ్మదీయులు జోలే పట్టుకొని పోవాలి అని విర్రవీగాడు. కాని ఫలితమేమైనది?. నేడు అహ్మదియ్యా జమాఅత్ 200 దేశాలలో స్థిరపడింది. ఈ జమాఅత్ దేవుడు ఏర్పాటు చేసిన జమాఅత్. మేము ప్రతి క్షణం దైవ సహాయాన్ని చూస్తున్నాము. కావున మనం ఇప్పుడు చింతించవలసిన విషయమేమనగా, మనం అల్లాహ్ వైపు మోకరిల్లు తున్నామా? లేదా?. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కు వ్యతిరేకముగా వ్రాయబడిన పదాలను చదివి మనం మన హృదయాల్లో ఆందోళన చెందువారము కాకూడదు. రాత్రి దువాలలో దైవానుగ్రహాన్ని, అతని కరుణను ఆకాంక్షించేవారము కావాలి. తమ సజ్దా స్థానాలను తడపండి. బలహీనులను అధికారులుగా మార్చిన ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవాన్ని పిలువాలి. ఓ దేవుడా నీ దయను యాచిస్తూ, నేడు మేము కోరుతున్నదేమనగా, మా కొరకు బిగించబడుతున్న ఈ భూమిని మా కొరకు పూల వనము వలే మార్చుము. ఓ దయగల దేవుడా!, మమ్ము కరుణించి అనుగ్రహాన్ని ప్రసాదించుము. ...(ఆమీన్).

# జుమా ప్రసంగము

హజ్రత్ అలీ రజియల్లాహు తాలా అన్‌హు ప్రస్తావన కొనసాగుచున్నది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి అనారోగ్య సమయంలో హజ్రత్ అలీ రజి చేసిన సేవలను గూర్చి బుఖారిలో ఒక కథనము ఈ విధముగా గలదు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్ర అనారోగ్యమునకు గురైనప్పుడు నా ఇంట్లో వైద్యం చేయించడం కొరకు పవిత్ర సతీమణులను అనుమతి కోరగా వారు అందుకు అనుమతి నిచ్చారు. అప్పుడు హుజూర్ (స)ను ఇద్దరు వ్యక్తుల సహాయంతో కాళ్ళు నేలకు రాసుకొనుచుండగా బయటికి తీసుకవచ్చారు.

హజ్రత్ అబూ బకర్ రజి హజ్రత్ అలీ రజిను ఉద్దేశిస్తూ ఈవిధముగా అన్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పిన్నాన్న కుమారుడా మరియు హుజూర్ (స) అల్లుడా! మీరు ముస్లింలా ఐక్యతను తెంచుటకు ప్రయత్నిస్తున్నారా? అని అడిగారు. అందుకు హజ్రత్ అలీ! రజి ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా! మీరు నా విషయంలో త్వరగా తప్పు పట్టకండి అని విన్నవించుకొని, ఆ తరువాత వెంటనే వారు రజి హజ్రత్ అబూబకర్ రజి బైఅత్ చేశారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో స్పష్టముగా ఈ విషయాన్ని తెలియజేశారు. హజ్రత్ అలీ రజి ఏనాడు కూడ తమ పూర్వపు ఖలీఫాలకు వ్యతిరేకముగా నడుచుకోలేదు. పైగా వారి బైఅత్ చేశారు. అలా కాకుండా ప్రజలు తెల్పినట్లుగా హజ్రత్ అలీ రజి హజ్రత్ అబూబకర్ రజి బైఅత్ చేయలేదని భావించినచో అట్టి విషయం హజ్రత్ అలీ రజి స్థాయిని దిగజార్చుతుంది కాని పెంచదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

దుష్టులు హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటిని ముట్టడిచేసి వారికి మంచినీళ్ళు కూడ చేరకుండా అడ్డుకోసగారు. అప్పుడు హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటిపై నుండి త్రొంగిచూస్తూ, మీలో అలీ రజి ఉన్నాడా? అని అడుగగా, ప్రజలు లేరని సమాధానం ఇచ్చారు. మీలో సఅద్ రజి ఉన్నాడా? అని మరల అడుగగా, వారికి ఎలాంటి సమాధానం రాలేదు. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి కొంత సమయం మౌనంగా ఉండి ఎవరైనా హజ్రత్ అలీ రజితో మంచినీళ్ళు పంపించమని చెప్పండి అని కోరారు. హజ్రత్ అలీ రజికు ఈ విషయం తెలియగానే మూడు తోలు సంచులలో నీటిని నింపి హజ్రత్ ఉస్మాన్ రజికు పంపించారు.

హజ్రత్ ఉస్మాన్ రజిను అమరుడిని చేసిన తరువాత ద్రోహులు బైతుల్ మాల్ సంపద మొత్తం దోచుకున్నారు. అంతేగాకా వారిని ఎదురించినచో ప్రాణాలు తీస్తాము అని భయపెట్టారు. ప్రజలు ఏకం కాకుండా చూశారు. ఎవరిని కూడ ఏకం కాకుండా చర్యలు తీసుకున్నారు. నేడు పాటిస్తున్న 144వ సెక్షన్‌ను వారు ఆనాడు పాటించారు. మదీనా చుట్టు గట్టి పటిష్టతను ఏర్పాటు చేశారు. ఎవరిని కూడ బయటికి వెళ్ళనివ్వలేదు. కరుఫ్యూ వలే విధించారు.

ఇచట నేను ఒక ముఖ్య విషయము చెప్పదలచినదేమనగా పాకిస్తాన్ అహ్మదీయులు దైఆల వైపు ఎంత శ్రద్ధ చూపవలెనో అంత శ్రద్ధ ఇంకా చూపడం లేదు. కావున గతము కంటే ఎక్కువ, మరీ ఎక్కువ దుఆల వైపు శ్రద్ధ చూపండి. అల్లాహ్ తఆలా త్వరగా మన ఈ కష్టములను దూరము చేసి సౌలభ్యలములను సృష్టించుగాక! ఇస్లాం స్వచ్ఛమైన సందేశమును మనము స్వతంత్రంగా పాకిస్తాన్‌తో పాటు ప్రపంచమంతటా అందించు వారమగుదము గాక!.

నమాజుల తర్వాత నేను కొన్ని పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు కూడ చదివింతును. డా॥ తాహిర్ అహ్మద్ రబ్వా గారిది మొదటి జనాజ. వీరు చౌధ్రి అబ్దుర్రజ్జాఖ్ అమరుని కుమారులు. వీరు నవాబ్‌షాహ్ జిల్లా మాజీ అమీర్‌గా వుండిరి. 4 డిసెంబర్ తేదీన 60 స॥ల వయసులో గుండె నొప్పి వలన మృతి చెందారు. إِنَّا لِلّٰهِ وَإِنَّا إِلَيْهِ رَاجِعُوْنَ

**సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 18 డిసంబర్ 2020, (18 ఫతహ్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

హజ్రత్ అలీ రజియల్లాహు తాలా అన్‌హు ప్రస్తావన కొనసాగుచున్నది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి అనారోగ్య సమయంలో హజ్రత్ అలీ రజి చేసిన సేవలను గూర్చి బుఖారిలో ఒక కథనము ఈ విధముగా గలదు: ఉబైదుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ ఈ విధముగా ఉల్లేఖించారు: హజ్రత్ ఆయిషా రజియల్లాహు తాలా అన్‌హా ఈ విధముగా తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్ర అనారోగ్యమునకు గురైనప్పుడు నా ఇంట్లో వైద్యం చేయించడం కొరకు పవిత్ర సతీమణులను అనుమతి కోరగా వారు అందుకు అనుమతి నిచ్చారు. అప్పుడు హుజూర్ (స)ను ఇద్దరు వ్యక్తుల సహాయంతో కాళ్ళు నేలకు రాసుకొనుచుండగా బయటికి తీసుకవచ్చారు. ఆ సమయంలో హుజూర్ (స) హజ్రత్ అబ్బాస్ రజి మరియు మరొకరి మధ్యలో ఉన్నారు. అనగా హుజూర్ (స) ఆ సమయంలో మస్జిద్‌కు వెళ్ళుటకు ఇద్దరు వ్యక్తుల సహాయంతో హజ్రత్ ఆయిషా రజి ఇంట్లో నుండి బయటికి వచ్చారు. ఉబైదుల్లాహ్ మరల ఇలా తెలిపారు: హజ్రత్ ఆయిషా రజి తెల్పిన విషయాన్ని గూర్చి నేను హజ్రత్ అబ్బాస్ రజిను అడుగగా, అందుకు వారు (రజి) హజ్రత్ ఆయిషా రజి తెల్పిన ఆ రెండవ వ్యక్తి ఎవరో నీకు తెలుసా? అని నన్ను అడిగారు. అందుకు నేను హజ్రత్ ఆయిషా రజి ఆ రెండవ వ్యక్తి పేరు నాకు తెలుపలేదు అని కావున నాకు తెలియదు అని నేను సమాధానం ఇవ్వగా, హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఆ రెండవ వ్యక్తి హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజియల్లాహు తాలా అన్‌హు అని సమాధానం ఇచ్చారు.

(సహీ బుఖారి, కితాబుల్ అజాన్, బాబ్ హద్దుల్ మరీజ్ ఇన్ యష్‌అదుల్ జమాఅత్ హదీస్ సంఖ్య 665)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్ర అనారోగ్యమునకు గురై మృతి చెందుటకు కారణమైన జబ్బు సమయంలో హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి హుజూర్ (స) ఇంట్లో నుండి బయటికి వస్తుండగా అనుచరులు ఓ అబుల్ హసన్ రజి! ఈ రోజు ఉదయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆరోగ్యం ఎలా ఉన్నది? అని అనుచరులు ప్రశ్నించారు. అందుకు వారు (రజి) అల్ హందులిల్లాహ్ ఈ రోజు ఉదయం హుజూర్ (స) ఆరోగ్యం నిలకడగానే ఉన్నది అని సమాధానం ఇచ్చారు. అందుకు హజ్రత్ అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ రజి హజ్రత్ అలీ రజి చేతిని పట్టుకొని " దేవుని ప్రమాణం! నీవు మూడు రోజుల తరువాత ఒకరి ఆధీనంలో ఉంటావు. ఎందుకనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అనారోగ్యములోనే మృతి చెందునని నాకు అనిపిస్తున్నది. అందుకు కారణం అబ్దుల్ ముత్తలిబ్ కుటుంబస్తులు మరణించడానికి ముందు ఏర్పడే వారి ముఖ కవళికలను నేను బాగుగా ఎరుగుదును. కావున రమ్ము, మనము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని ఈ విషయంను గూర్చి అనగా ఖిలాఫత్ ఎవరి వంశంలో కొనసాగుతుంది? అని అడుగుదాము. ఒకవేళ మనలో కొనసాగినచో మనకు తెలుస్తుంది, లేదా ఇతరులలో కొనసాగినచో ఆ విషయం కూడ మనకు తెలుస్తుంది . లేదా హుజూర్ (స) ఈ విషయంలో మనకు ఏదేని ఒక ఉపదేశమును గూర్చి తెలియజేస్తారు" అని అన్నారు. అందుకు హజ్రత్ అలీరజి దేవుని ప్రమాణం! ఒకవేళ మనం ఈ విషయంను గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రశ్నించినచో, హుజూర్ (స) ఆ గౌరవాన్ని గూర్చిన శుభవార్తను మనకు అందించనిచో హుజూర్ (స)

తరువాత కూడ ప్రజలు ఎన్నడు మనకు ఆ గౌరవాన్ని ఇవ్వరు . కావున ఈ విషయమును గూర్చి నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రశ్నించను అని సమాధానం ఇచ్చారు. (సహి బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ మర్జ్ అన్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం వ వఫాతహు హదీస్ 4447, అనువాదం హజ్రత్ సయ్యద్ జైనులాబిదీన్ వలియుల్లాహ్ షా గారు సంపుటి 9, పుట 337-338).

ఇది కూడ బుఖారికి చెందిన కథనమే. బుఖారి కథనములో ఈ చోట ఈ అరబి పదాలు గలవు. అన్త వల్లాహి బఅద సలాసతిన్ అబ్దుల్ అసా. ఈ కథనమును గూర్చి హజ్రత్ సయ్యద్ వలి ఉల్లాహ్ షా గారు తమ గ్రంథములో ఈ విధముగా పేర్కొన్నారు. ఈ పదాలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మరొకరి ఆధీనంలోకి వెళ్ళునట్టి వ్యక్తి కొరకు ఉచ్చరించ బడ్డాయి. దీని అర్థమేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడు రోజుల తరువాత మృతి చెందుతారు. (సహి బుఖారి, అనువాదం హజ్రత్ సయ్యద్ జైనులాబిదీన్ వలియుల్లాహ్ షా గారు సంపుటి 9, పుట 337).

హజ్రత్ ఆమీర్ ఈ విధముగా తెలిపారు: (దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత )హజ్రత్ అలీ రజి, హజ్రత్ ఫజల్ రజి, హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజిలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు స్నానం చేయించారు. మరల వారే హుజూర్ (స)ను సమాధిలోకి దించారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆ ముగ్గురు అనుచరులు తమతో పాటు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిను కూడ కలుపుకున్నారు.

(సునన్ అబూ దావూద్, కితాబుల్ జనాయిజ్, బాబ్ కమ్ యుదిఖిలుల్ ఖబ్ర్, హదీస్ 3209).

హజ్రత్ అలీ రజి హజ్రత్ అబూబకర్ రజి బైఅత్ చేసిన విషయమును గూర్చి అనేక కథనములలో అనేక రకాలుగా గలదు. కొన్నింటిలో హజ్రత్ అలీ రజి వెంటనే విధేయతతో హజ్రత్ అబూబకర్ రజి బైఅత్ చేశారు అని గలదు, మరి కొన్నింటిలో మాత్రం అందుకు భిన్నముగా గలదు. మొత్తానికి హజ్రత్ అబూ సయీద్ ఖుద్రి రజి ఈ విధముగా తెలిపారు: ముహాజిర్లు మరియు అన్సార్‌లు హజ్రత్ అబూబకర్ రజి బైఅత్ చేసిన తరువాత హజ్రత్ అబూబకర్ రజి మెంబర్‌పై నిలబడి ప్రజలను చూడసాగారు, వారిలో హజ్రత్ అలీ రజి వారికి కనిపించలేదు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ అలీ రజిను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందుకు అన్సార్‌కు చెందిన కొందరు వ్యక్తులు వెళ్ళి హజ్రత్ అలీ రజిను తీసుకొని వచ్చారు. అప్పుడు హజ్రత్ అబూ బకర్ రజి హజ్రత్ అలీ రజిను ఉద్దేశిస్తూ ఈవిధముగా అన్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పిన్నాన్న కుమారుడా మరియు హుజూర్ (స) అల్లుడా! మీరు ముస్లింలా ఐక్యతను తెంచుటకు ప్రయత్నిస్తున్నారా? అని అడిగారు. అందుకు హజ్రత్ అలీ! రజి ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా! మీరు నా విషయంలో త్వరగా తప్పు పట్టకండి అని విన్నవించుకొని, ఆ తరువాత వెంటనే వారు రజి హజ్రత్ అబూబకర్ రజి బైఅత్ చేశారు. (సీరత్ అమీరుల్ మోమినీన్ అలీ బిన్ అబూ తాలిబ్ షఖ్సియతు వ అస్రా పుట 119- అల్ ఫజల్ అస్సాని అలీ బిన్ అబూ తాలిబ్ ఫి అహదుల్ ఖులఫాఅర్రాషిదీన్.... దారుల్ మఅరుఫతు బెహ్రూత్ లిబ్నాన్ 2006) (సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే కసీర్ పుట 693, జికర్ ఎహ్‌తిరాఫ్ సఅద్ బిన్ ఉబాదహ్‌త్ బిసహతు మా ఖాల అస్సిద్దీఖ్ యౌముల్ సఖీఫతు, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005).

తారీఖే తబ్రీలో ఈ విధముగా గలదు: హబీబ్ బిన్ అబూ సాబిత్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అలీ రజి తమ ఇంట్లోనే ఉన్నారు. అంతలో ఒక వ్యక్తి వచ్చి మీ నుండి బైఅత్ తీసుకోవడం కోసం హజ్రత్ అబూబకర్ మీ ఇంటికి వచ్చారు అని హజ్రత్ అలీ రజికు తెలియజేశారు. ఆ సమయంలో హజ్రత్ అలీ రజి చొక్కా వేసుకొని ఉన్నారు. ఆ స్థితిలోనే వారు వెంటనే బయటికి వచ్చారు. ఆ సమయంలో వారు ఎలాంటి ఆయుధాన్ని గాని, ఎలాంటి దుప్పటిని గాని తీసుకొనుటకు ప్రయత్నించలేదు. ఎందుకనగా వాటి వలన ఆలస్యం అవుతుందని భావించారు. అలా వారు రజి హజ్రత్ అబూ బకర్ రజి బైఅత్ చేశారు. ఆపై హజ్రత్ అబూబకర్ రజి ప్రక్కనే కూర్చొని ఉన్నారు. ఆ తరువాత వారు తమ వస్త్రాలను అక్కడికి తెప్పించుకొని అక్కడే ఆ వస్త్రాలను ధరించారు. అలా వారు రజి హజ్రత్ అబూ బకర్ రజి సమావేశంలోనే కూర్చుండిపోయారు.

(తారీఖే తబ్రి, సంపుటి 3, పుట 257, హదీస్ అస్సఖీఫతు ప్రచురణ దారుల్ ఫికర్ లిబ్నాన్ 2002).

అల్లామా ఇబ్నే కసీర్ ఈ విధముగా వ్రాసారు. హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత మొదటి రోజు లేదా రెండవ రోజున హజ్రత్ అబూబకర్ రజి బైఅత్ చేశారు. ఇదే సత్యం. ఎందుకనగా, హజ్రత్ అలీరజి ఎన్నడు కూడ హజ్రత్ అబూబకర్ రజిను వీడలేదు మరియు హజ్రత్ అబూబకర్ రజి వెనకాల నమాజ్ సల్పకుండా ఉండలేదు. (సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే కసీర్ పుట 694, జికర్ ఎఅతరాఫ్ సఅద్ బిన్ ఉబాదహ్ బిసహతు మా ఖాల అస్సద్దీఖ్ యౌముల్ సఖీఫతు, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005).

హజ్రత్ అలీరజిను గూర్చి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు: హజ్రత్ అలీ కరముల్లాహ్ వజ్‌హహు హజ్రత్ అబూబకర్ రజి బైఅత్ చేయుటలో కొంత ఆలస్యము చేసినను ఇంటికి చేరుకున్న వెంటనే ఏ ఆలోచన వచ్చిందో దేవునికి తెలుసు గాని ఇంటికి చేరడమే ఆలస్యము తలపాగ చుట్టుకోకుండానే తమ టోపిని తలపై పెట్టుకొని బైఅత్ చేయుటకు వారు ముందుగా వచ్చారు, ఆ తరువాత తలపాగను తెప్పించుకున్నారు. బహుశా వారి హృదయంలో ఆలస్యము చేయడం పాపము అనే ఆలోచన వచ్చి ఉండవచ్చును. అందుకోసమే వారు తలపాగ కూడ చుట్టుకోకుండా త్వరత్వరగా రావడం జరిగింది.

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 183, ఎడిషన్ 1984)

అనగా బట్టలు కూడ సరిగా వేసుకోకుండానే త్వరత్వరగా వచ్చారు.

ఇతర కథనాలలో మాత్రం హజ్రత్ అలీ రజి హజ్రత్ ఫాతిమా రజి మృతి చెందిన తరువాత హజ్రత్ అబూబకర్ రజి బైఅత్‌చేశారని పేర్కొనడం జరిగింది. బుఖారిలో కూడ హజ్రత్ ఫాతిమా రజియల్లాహు తాలా అన్‌హా మృతి చెందునంత వరకు హజ్రత్ అలీ రజి బైఅత్ చేయలేదని ఉన్నది.

(సహి బుఖారి కితాబుల్ ముఘాజి, బాబ్ ఘజ్వా ఖైబర్ హదీస్ 4220)

బుఖారిలో ఉన్నటు వంటి ఈ కథనాన్ని అనేక మంది విశ్లేషకులు అనేక రకాలుగా విశ్లేషణలు చేశారు. ఈ క్రమంలోనే ఇమామం బెహఖి హసనుల్ కుబ్రాలో ఇమామ్ షఅహాబుద్దీన్ జహ్రి కథనమును విశ్లేషిస్తూ ఈ విధముగా పేర్కొన్నారు: హజ్రత్ అలీ రజి హజ్రత్ ఫాతిమా రజి మృతి చెందునంత వరకు హజ్రత్ అబూబకర్ రజి బైఅత్ చేయలేదు అనే కథనాన్ని ఈ విధముగా అనువాదించారు. ఇమాం జహ్రి తెల్పిన కథనము అనగా హజ్రత్ అలీ రజి హజ్రత్ ఫాతిమా రజి మృతి చెందునంత వరకు హజ్రత్ అబూబకర్ రజి బైఅత్ చేయలేదు అనే విషయం సరైనది కాదు. ఈ కథనములో హజ్రత్ అబూ సయీద్ ఖుద్రి రజి కథనముగా చాలా సరైనది. ఆ కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అలీ రజి సఖీఫా చేయబడిన సాధారణ బైఅత్‌లో హజ్రత్ అబూబకర్ రజి చేతిపై బైఅత్ చేశారు. (అస్సుననుల్ కుబ్రా లిల్ బెహఖి, కితాబు ఖసముల్ ఫై వల్ ఘనిమతు బాబ్ బయాన్ ముసర్రిఫు అర్బఅతు అఖ్మీసు లఫి బఅద రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం.... హదీస్ 12732).

కొందరు ఉలమాలు బుఖారిలో పేర్కొనబడిన ఈ కథనాన్ని ఈ విధముగా విపులీకరించారు: ఆ రెండవ సారి చేసిన బైఅత్‌కు తజ్‌దీదే బైఅత్ అని నామకరణం చేశారు. బుఖారి వంటి ప్రముఖ పుస్తకంలో ఈ కథనము ఉన్నచో దానికి ఒక ప్రత్యేకత ఉంటుంది అనే ఉద్దేశముతో వారు హజ్రత్ అలీ రజి చేసిన రెండవ బైఅత్‌కు ఈ విధమైన అర్థాన్ని తీసుకున్నారు. అంతేగాని బుఖారిలో పేర్కొనబడిన కథనాలన్ని సరైనవే కావాలని ఏమి లేదు. కావున ఈ క్రమంలోనే డాక్టర్ అలీ ముహమ్మద్ సెలాబి తన పుస్తకము సీరత్ అమీరుల్ మోమినీన్ హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ షఖ్సియతు వ అసరుహులో ఈ విధముగా పేర్కొన్నారు. అల్లామా ఇబ్నే కసీర్ మరియు అనేక మంది ఉలమాల దృష్టిలో హజ్రత్ అలీ రజి ఆరు మాసాల తరువాత అనగా హజ్రత్ ఫాతిమా రజి మృతి చెందిన తరువాత రెండవసారి బైఅత్ చేశారు. పు:న బైఅత్ చేశారు.

( సీరత్ అమీరుల్ మోమినీన్ హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ షఖ్సియతు వ అసరుహు పుట 121, అల్ ముబ్‌హసుల్ అవ్వల్, అలీ బిన్ అబూ తాలిబ్ ఫి అహది సిద్దీఖ్..... దారుల్ మఅరుఫతు బెహ్రూత్ 2006).

వారు ఆ బైఅత్‌కు బైఅత్-ఏ- తజ్‌దీద్ అని నామకరణం చేశారు. ముందుగా వారు బైఅత్ చేశారు. హజ్రత్ ఫాతిమా మృతి చెందిన తరువాత మరల బైఅత్ చేశారు.

అల్లామా ఇబ్నే కసీర్ ఈ విధముగా వ్రాసారు: హజ్రత్ ఫాతిమా రజి మృతి చెందిన తరువాత హజ్రత్ అలీ రజి మరల హజ్రత్ అబూబకర్ రజి బైఅత్ చేయడం ఉత్తమమని భావించారు. (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే కసీర్ పుట 694, జికర్ ఎతరాఫ్ సఅద్ బిన్ ఉబాదహ్ .......దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005).

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ

రచన సిర్రుల్ ఖిలాఫాలో ఈ విధముగా వ్రాసారు: ఆ రచన అరబి భాషలో ఉన్నది, దాని ఉర్దు అనువాదం ఈ విధముగా గలదు: (సిద్దీఖే అక్బర్‌ను గూర్చి ఆరోపణలు చేయువారిని గూర్చి హుజూర్ (అ) ఈ విధముగా తెల్పుచున్నారు: ఆ సమయంలో హజ్రత్ అలీరజిను ఖలీఫాగా ఎన్నుకోవలసిందని ప్రజలు భావిస్తుంటారు. ఆ విషయాన్ని గూర్చి ప్రస్తావిస్తూ హుజూర్ (అ) ఇలా తెలిపారు:) ఒకవేళ మనం ప్రజలు చెప్పుకుంటున్న విషయాలను అనగా సిద్దీఖే అక్బర్ ప్రాపంచిక మరియు వైభవాలకు ప్రాధాన్యత నిచ్చారు, ఆకాంక్షించారు, మోసం చేశారు అనే విషయాలను నమ్మినచో నవూజ్ బిల్లాహ్ దేవుని సింహమైన హజ్రత్ అలీ రజి దాంబికులలో ఒకరని కూడ నమ్మవలసి వస్తుంది. అప్పుడు మనం కూడ వారిని గూర్చి ఈ విధముగా ఆలోచించవలసి ఉంటుంది. అనగా హజ్రత్ అబూబకర్ రజి ప్రపంచాన్ని కాదని అల్లాహ్ పట్ల ప్రేమాభిమానాలు పెంచుకోకుండా ప్రపంచం మరియు దాని అందచందాలకు ముగ్ధులైపోయారు. అందుకే వారు అవిశ్వాసులు దాంబికుల సాన్నిహిత్యంను వదలలేక పోయారు. (హజ్రత్ అబూబకర్ రజిను అవిశ్వాసుడు అని భావిస్తుంటారు, అంతేగాకా వారిని గూర్చి చాలా కఠినమైన పదాలను ఉచ్చరిస్తూ వారిని అవమాన పరుస్తుంటారు.) పైగా మోసపూరితులతో కలసి ఉంటూ, సుమారు 30 సంవత్సరాల వరకు మోసం చేస్తూనే వచ్చారు. ఒకవేళ హజ్రత్ అలీ రజి దృష్టిలో సిద్దీఖే అక్బర్ మోసగాడైనచో అలాంటప్పుడు మరి వారు రజి వారి బైఅత్ చేయుటకు ఎందుకు సుముఖతను చూపారు. దౌర్జన్యము, దుర్మార్గము, దుష్టత్వములు ఉన్న ఆ నేలను వదిలి ఇతర ప్రాంతాలకు ఎందుకు వలస వెళ్ళలేక పోయారు?. వారు వలస వెళ్ళలేనంత చిన్నదిగా దేవుని భూమండలం లేదు కదా?. ప్రస్థానం చేయడం నిష్టాపరుల సాంప్రదాయం. విధేయుడైన ఇబ్రాహీంను చూడండి. సత్యాన్ని ప్రకటించుటలో వారు ఎంతో ధైర్యవంతులు. (చాలా సహసం గలవారు) వారి తండ్రి మార్గభ్రష్టత్వమును అనుసరిస్తున్నారని, సన్మార్గమును వీడినారని తెలుసుకొని, వారి జాతివారు విగ్రహారాధనలు చేయుచున్నారని, మహోన్నతుడైన, మహాత్ముడైన సంరక్షకుడి నుండి అంధాకారములోకి జారిపోయారని తెలుసుకొని వారు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా, ఎంతో నిర్భయముగా, వారు ఏమనుకుంటారో అని పట్టించుకోకుండా వారి అభిమతాల నుండి దూరం వెళ్ళిపోయారు. వారు మంటలో వేయబడ్డారు గాని దుష్టులకు భయపడి దాంబికత్వమును అవలంభించలేదు, ఇది సత్పురుషుల జీవిత చరిత్ర. వారు నీళ్ళకు, మంటలకు భయపడిపోరు. వారు మోసాన్ని పాపముగా, సిగ్గుమాలిన పనులను తప్పుగా భావిస్తుంటారు. ఒకవేళ వారు పొరపాటున కూడ ఇలాంటి వాటికి గురైనచో వారు పాశ్చాత్తపం చెందుతూ దేవున్ని ఆశ్రయించెదరు. అలాంటప్పుడు హజ్రత్ అలీ రజి సిద్దీఖే అక్బర్ రజి మరియు ఫారూఖ్ రజిలు అవిశ్వాసులు, ఇతరుల హక్కులను హరించు వారని తెలిసి కూడ వారి బైఅత్ ఎందుకు చేశారు అనే విషయం ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. వారు అనగా హజ్రత్ అలీ రజి చాలా కాలం వరకు వారి ఇరువురితో కలసి మెలసి జీవితం గడిపారు. ఎంతో స్వచ్ఛతతో, స్వాభిమానంతో వారిని అనుసరించారు. వారు ఎన్నడు కూడ వారి ఆదేశాలలో ఎలాంటి నిర్లక్ష్యమును చూపలేదు. ఏనాడు కూడ ఎలాంటి అయిష్టతను వ్యక్తపర్చలేదు. ఏ కారణంను కూడ వారు చూపలేదు. వారి విశ్వాస శక్తి కూడ వారిని అడ్డుకోలేదు. అది కూడ వారి దౌర్జన్యం, దుష్టత్వం, అవిశ్వాసంను గూర్చి తెలిసిన తరువాత. ఇవియే గాకుండా వారి మధ్యలో మరియు అరబ్ తెగల మధ్యలో ఎలాంటి తెగింపులు రాలేదు. ఎలాంటి చాటుమాటు తనం లేకుండెను, ఏనాడు కూడ వారు ఖైది చేయబడలేదు. అలాంటప్పుడు వారు అరబ్ దేశాలకు చెందిన ఇతర ప్రాంతాలకు కూడ వెళ్ళిపోవచ్చును కదా!. తూర్పు, పడమరల వైపు ప్రస్థానం చేయవచ్చును కదా!. ఒకవేళ అలాంటి పరిస్థితులు ఉన్నచో ఎలాంటి బలవంతము లేనిచో, ఎలాంటి నిబంధనలు లేనిచో మరి వారు ప్రస్థానం చేయవచ్చును కదా!. ప్రజలను యుద్ధానికి సిద్ధం చేయవచ్చును కదా!. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు. కేవలం వారు ప్రస్థానం చేయడమే గాకుండా ప్రజలను యుద్ధానికి కూడ సిద్ధం చేయవచ్చును. వారు అవిశ్వాసులు, దాంబికులు కావున వారికి వ్యతిరేకముగా యుద్ధం చేయవచ్చును. వీరులను యుద్ధానికి ప్రోత్సహించవచ్చును. వారి ఆకట్టుకునే ఉపన్యాసాలు ఇతరులను ముగ్ధులను చేయవచ్చును. వారి సహాయంతో దాంబికత్వంను అవలంభించిన వారితో యుద్ధం చేయవచ్చును. మరల వారు (అ) ఇలా తెలిపారు: ముసల్మా కజ్జాబ్ వద్ద సుమారు ఒక లక్ష మంది వీరులు యుద్ధానికి సిద్ధముగా ఉన్నారు. వాస్తవానికి హజ్రత్ అలీ రజి ఆ సహాయానికి చాలా అర్హులు. అలాంటి పోరాటానికి ఎక్కువ సమర్థులు. అలాంటప్పుడు మరి వారు అనగా హజ్రత్ అలీ రజి ఎందుకు అవిశ్వాసులను అనుసరించారు. వారి కంటే పూర్వం గడిచిన వారిని మీరే అవిశ్వాసులు అని అంటున్నారు కదా!. వారికి అధికారం వచ్చిన కూడ నిస్సహాయులుగా కూర్చున్నారు. వీరుల వలే ధైర్యముగా ఎదురించలేదు. వారి వైభవం మరియు కీర్తి ఎంతో ఉన్నత స్థాయికి చేరినప్పటికి కూడ ఎందుకు వారు వారిని ఎదురించలేక పోయారు. వారిని వాటి నుండి ఎందుకు ఆపలేదు?. వారు యుద్ధం చేయుటకు, పోరాటాలు చేయుటకు, సత్యాన్ని సుస్థిర పర్చడం కొరకు ఎందుకు కంకణం కట్టుకోలేదు. వారు వారి జాతిలోనే ఎంతో స్పష్టముగా, చాతుర్యతతో ఉపన్యసించేవారు కదా!, వారి సంభాషణలు ఇతరులకు ప్రాణాలు పోయినట్లు లేవా?. వారికి ఉన్నటు వంటి వాకుచాతుర్యంతో శ్రోతలందరిని తమ చుట్టు ప్రక్కల ప్రోగు చేసుకొను సామార్థ్యం ఉన్నవారు. అది కూడ కేవలం ఒక గంట వ్యవధిలోనే. అంతకన్న తక్కువ సమయంలోనే. ప్రజలు ఒక అసత్యవంతుని వద్ద ప్రోగు అయినపుడు దేవుని సింహం స్థితి మరోలా ఉండాలి. వారు గొప్ప గొప్ప కార్యములు చేపట్టువారు, దేవుని సహాయం గలవారు, సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్ అభిమానం గలవారు, అన్నిటికంటే ఆశ్చర్యకరమైన విషయమేమనగా వారు కేవలం నూతన ముస్లింలా వ్యవహరించేదమే గాకుండా అనగా కేవలం వారి బైఅత్ చేయడమే గాకుండా, ప్రతి నమాజ్‌ను వారు ఆ ఇద్దరు గౌరవనీయుల వెనుకాల అనగా అబూబకర్ రజి మరియు ఉమర్ రజి ల వెనుకాల చదువేవారు. ఏ సమయంలో కూడ వారు ఆలస్యం చేయలేదు. ఫిర్యాదు చేయువారి వలే ఎన్నడు ఫిర్యాదు చేయలేదు. వారు వారి సలహా మండలిలో పాల్గొన్నారు. వారి ప్రకటనలను బలపరిచారు. వారు తమ పూర్తి శక్తి సామర్థ్యముతో వారికి సహాయంను అందించారు. ఏనాడు కూడ వెనుకంజ వేయలేదు. కావున ఒక్కసారి ఆలోచించి చూడండి, ద్వేషించువారి, దౌర్జన్యం చేయువారి స్థితి ఇలాగే ఉంటుందా?. వారు అసత్యవంతులు, మోసకారులు అని తెలిసి కూడ హజ్రత్ అలీ రజి అసత్యులను అనుసరిస్తూనే ఉన్నారా?. ఒక విధముగా చూసినచో వారి దృష్టిలో మోసం, సత్యం రెండు సమానమేనా?. మరల వారు (అ) హజ్రత్ అలీ రజిను గూర్చి ఇలా తెలిపారు: సర్వ శక్తి మంతుడైనా అల్లాహ్‌ను విశ్వసించువారిని మంటలలో కాల్చివేసిన, నాశనం చేయుటకు ప్రయత్నించిన కూడ వారు సత్యంకోసం ఒక క్షణం కూడ మోసపూరిత మాటలు మాట్లాడరు అనే విషయం వారికి తెలియదా?.

(సిర్రుల్ ఖిలాఫా, రుహానీ ఖజాయిన్ సంపుటి 8, పుట 349-351, ఉర్దు అనువాదం: సేకరణ సిర్రుల్ ఖిలాఫత పుట 86-91, ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో స్పష్టముగా ఈ విషయాన్ని తెలియజేశారు. హజ్రత్ అలీ రజి ఏనాడు కూడ తమ పూర్వపు ఖలీఫాలకు వ్యతిరేకముగా నడుచుకోలేదు. పైగా వారి బైఅత్ చేశారు. అలా కాకుండా ప్రజలు తెల్పినట్లుగా హజ్రత్ అలీ రజి హజ్రత్ అబూబకర్ రజి బైఅత్ చేయలేదని భావించినచో అట్టి విషయం హజ్రత్ అలీ రజి స్థాయిని దిగజార్చుతుంది కాని పెంచదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

ఖలఫాయే సాలిసా కాలంలో హజ్రత్ అలీ రజి చేసిన సేవలను గూర్చి ఈ విధముగా పేర్కొనడం జరిగింది. అనగా వారి కంటే ముందు గడిచిన ముగ్గురు ఖలీఫాలు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతిచెందిన తరువాత అరబ్‌కు చెందిన అనేక తెగలు మార్గభ్రష్టత్వంను ఎంచుకున్నాయి. మదీనాలో ఉన్నటు వంటి దాంబికులు కూడ తలపొగరు తనంను ప్రదర్శించసాగారు. బనూ హునైఫా మరియు యమామాకు చెందిన అనేక మంది ప్రజలు ముసల్మా కజ్జాబ్‌కు తోడుగా నిలిచారు. బనూ అసద్ మరియు తే లతో పాటు ఇతర తెగలవారిలో అధికులు తలిహా అసద్‌కు తోడుగా నిలిచారు. అతడు కూడ ముసల్మా వలే ప్రవకృత్వ వాగ్దానం చేశాడు. చాలా సమస్యలు ఎదురైనాయి, పరిస్థితులు భయంకరముగా మారాయి. అలాంటి పరిస్థితులలో హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఉసామా సైన్యాన్ని యుద్ధానికి పంపారు. ఆ సమయంలో వారి వద్ద చాలా తక్కువ మంది ప్రజలు ఉన్నారు. ఆ సమయంలో అనేక అడివి తెగలవారికి మదీనాపై దాడిచేయాలనే కోరిక కూడ కల్గింది. వారు మదీనాపై దాడిచేయుటకు ప్రణాళికను కూడ సిద్ధం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న హజ్రత్ అబూబకర్ రజి మదీనాకు చెందిన అన్ని మార్గాలలో కొంత మందిని రాత్రివేళ కాపలాగా నియమించారు. ఆ కాపలా కాయువారి పర్యవేక్షకుడిగా మరియు పర్యవేక్షకులుగా హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి, జుబైర్ బిన్ అవామ్ రజి, తల్హా బిన్ అబ్దుల్లాహ్ రజి, సఅద్ బిన్ అబీ వఖాస్ రజి, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్‌లు రజి గలరు. అనగా హజ్రత్ అలీ రజి ఆ సమయంలో కూడ ఒక పర్యవేక్షకుడిగానే కొనసాగారు.

(అల్ బిదాఅయతు వ న్నిహాయతు సంపుటి 7, పుట 307-308, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)

కాపలా కాయు సైనికుల ఒక భాగానికి వారు పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణ వార్త నలువైపుల వ్యాపించగానే అరబ్‌కు చెందిన అనేక తెగలు మార్గభ్రష్టత్వంను ఎంచుకున్నాయి. జకాత్ చెల్లించకుండా ప్రక్కకు తప్పు కున్నాయి. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి వారితో యుద్ధంచేయుటకు సిద్ధమైనారు. ఉర్వా మరల ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజి ముహాజిర్లు మరియు అన్సార్‌లలో కొందరిని తమకు తోడుగా తీసుకొని మదీనా నుండి ఇతర ప్రాంతాలకు వెళ్ళారు.వారు నజద్‌కు చెందిన ఎత్తైన ప్రాంతానికి భిన్నముగా ఒక లోతట్టు ప్రాంతానికి చేరుకోగా, అక్కడ ఉన్నటు వంటి ఆటవిక జాతుల వారు తమ భార్యపిల్లలతో పాటు అక్కడి నుండి పారిపోయారు. వాస్తవానికి వారు ఒకవైపు ముసల్మానులము అని ప్రకటించుకుంటూ ఇస్లాంను వీడలేదు కాని మరోవైపు జకాత్ చెల్లించుటకు సిద్ధముగా లేరు. అందుకే వారితో యుద్ధం చేశారు, అంతేగాని వారు ఇస్లాంను వీడినందుకు వారిని శిక్షించుటకు మాత్రం కాదు. అలా వారు పారిపోయిన తరువాత వారిలో కొందరు మనం కూడ ఈ సైన్యానికి ఒకరిని అమీర్‌గా నియమించి మనభార్య పిల్లల సంరక్షణ కొరకు మదీనాకు వెళ్ళుదాము అని హజ్రత్ అబూబకర్ రజికు సలహా ఇచ్చారు. ప్రజలు చాలా ఒత్తిడి తీసుకరాగా హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను అమీర్‌గా నియమించి, ఆపై వారికి పారిపోయిన వారిలో ఎవరైన మరల బైఅత్ చేసి జకాత్ చెల్లించుటకు సుముఖతను చూపినచో వారికి అవకాశంను కల్పించండి అని ఆదేశించారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి మదీనాకు తిరిగి వెళ్ళిపోయారు.

(తారీఖుల్ ఖులఫాఅ అజ్ జలాలుద్దీన్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూ బకర్ సుయూతి పుట 61, ఖలీఫతుల్ అవ్వల్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్‌హు, ఫసలు ఫి మా వఖఅ ఫి ఖిలాఫతు).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: చరిత్ర ద్వారా తెలియున దేమనగా, హజ్రత్ ఉమర్ రజి తమ ఖిలాఫత్ కాలంలో కొన్ని పర్యటన సమయంలో హజ్రత్ అలీరజిను మదీనాకు అమీర్‌గా నియమించే వారు. కావున తారీఖే తబ్రీలో ఈ విధముగా వ్రాసియున్నది. జసర్ ఘటన సమయంలో ఈరానీయ సైన్యంకు వ్యతిరేకముగా ముసల్మానులకు చాలా పెద్ద నష్టాన్ని ఎదుర్కొవలసి వచ్చింది. కొంత మంది సలహాల మేరకు హజ్రత్ ఉమర్ రజి స్వయముగా ఒక సైన్యాన్ని తీసుకొని ఈరాన్ సరిహద్దు ప్రాంతంలో పోరాటం చేస్తున్న ముసల్మానులకు సహాయంగా వెళ్ళుటకు సిద్ధపడ్డారు. ఆ సమయంలో కూడ హజ్రత్ ఉమర్ మదీనాకు గవర్నర్‌గా హజ్రత్ అలీ రజిను నియమించారు. (హఖ్ఖుల్ యఖీన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 9, పుట 383-384).

మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: అన్నిటికంటే అత్యంత భయంకరమైన ఓటమి ముసల్మానులకు జసర్ యుద్ధంలో లభించినది. ఈరానీయ సైన్యంనకు భిన్నముగా ముసల్మానుల సైన్యం కూడ చాలా బలవంతముగానే ఉన్నది. ఈరాని సైన్యాధ్యక్షుడు నది వెనకాల కొన్ని సైనిక బృందాలను ఏర్పాటు చేసి ముసల్మానుల కొరకు వేచియున్నాడు. ముసల్మానుల సైన్యం ఎంతో ఉత్సాహంతో వారిపై దాడిచేసింది. అలా వారిని వెనుకకు జరుపుతూ జరుపుతూ ముందుకు వెళ్ళింది. ఇది కూడా సైన్యాధ్యక్షుడి ఎత్తుగడనే. ఆ సమయంలో అతడు తన సైన్యాన్ని వెనుక నుండి ముసల్మానులపై దాడిచేయుటకు పంపినాడు. అనగా మరోవైపు నుండి సైన్యాన్ని పంపి వంతెనను ఆక్రమించారు. ఆపై ముసల్మానులపై దాడి చేయించాడు. ముసల్మానులు వారి ఎత్తుగడను అర్థం చేసుకొని వెనుకకు వచ్చారు, కాని అప్పటికే శత్రువులు వంతెనను ఆక్రమించారు. కావున వారు మరోవైపు మళ్ళినారు. ఆ సమయంలో శత్రువులు వారిపై చాలా బలంగా దాడిచేశారు. ఆ దాడి నుండి కాపాడుకోవడం కోసం ముసల్మానుల సైన్యంలో అధికభాగంకు నదిలోకి దూకవలసివచ్చింది. కాని నది ప్రవాహ తీవ్రతకు వారిలో అధికులు మృతిచెందారు. ముసల్మానులకు వాటిల్లిన ఈ నష్టాన్ని చూసిమదీనా వాసులు కూడ భయభ్రాంతులకు గురైనారు. హజ్రత్ ఉమర్ రజి మదీనా ప్రజలను ఏకం చేశారు. ఆపై " నేడు మదీనా మరియు ఈరాన్ మధ్యలో ఎలాంటి అడ్డుగోడ లేదు, మదీనా పూర్తిగా ఒంటరిగా మిగిలి పోయింది, కొన్ని రోజులలోనే శత్రువులు మదీనాపై దాడి చేయవచ్చును. అందుకే నేను స్వయముగా సైన్యాధ్యక్షుడిగా అక్కడికి వెళ్ళుతాను " అని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. అందుకు ఇతర అనుచరులు వారి అభిప్రాయాన్ని స్వాగతించారు, కాని హజ్రత్ అలీ రజి మాత్రం వారితో " ఒకవేళ మీరు పోరాడుతూ వీరమరణం పొందినచో ముసల్మానులు చెల్లా చెదురవుతారు, దేవుడు అలా చేయకుండునుగాకా!. వారి పట్టుసడలిపోతుంది. అందుకే మరొకరికి ఈ బాధ్యతను అప్పగించండి, స్వయముగా మీరే వెళ్ళకండి" అని సలహా ఇచ్చారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి సిరియాలో రోమన్‌లతో పోరాటం చేయుచున్న సఅద్ రజికు సాధ్యమైనంత మేరకు సైన్యాన్ని పంపగలవు, ఎందుకనగా ప్రస్తుతం మదీనా ఖాళిగా ఉన్నది. ఒకవేళ శత్రువును వెంటనే అడ్డుకోలేక పోయినచో మదీనాపై దాడిచేసే ప్రమాదం ఉన్నది అని " అని లేఖ వ్రాసారు. (మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య వార్షిక సమావేశం... లో కొన్ని ముఖ్య మార్గదర్శకాలు, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 22, పుట 56-57).

హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలో చెలరేగిన అల్లర్లు, అలజడులను దూరం చేయుటకు హజ్రత్ అలీ రజి వారికి ఎంతో చక్కటి సలహాను ఇచ్చారు. ఒకసారి హజ్రత్ ఉస్మాన్ రజి వారిని ఇలా అడిగారు, దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను ఏ విధముగా ఎదుర్కొనవచ్చును?. అందుకు హజ్రత్ అలీ రజి ఎంతో నిర్మొహమాటంగా, నిర్భయముగా ఈ విధముగా సమాధానం ఇచ్చారు. నేడు దేశంలో ఏర్పడిన పరిస్థితులకు కారణం మీ విధి నిర్వాహణ, మీకు పరిపాలన దక్షత లేకపోవడం. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి నేను హజ్రత్ ఉమర్ రజి సూచనల మేరకే అధికారులను నియమించాను కదా!, అయినా కూడ వారి వలన ఇలాంటి సమస్య ఎందుకు తలెత్తుచున్నది? అని ఆవేధనను వ్యక్త పరిచారు. అందుకు హజ్రత్ అలీ రజి ఈ విధముగా సమాధానం ఇచ్చారు. మీరుచెప్పునది సరైనదే. కాని హజ్రత్ ఉమర్ రజి అధికారలన్నింటిని తమ చేతులలో ఉంచుకునేవారు. వారు ఎంతటి నిబద్ధతతో వ్యవహరించేవారనగా, అరబ్‌లోని అతి కఠినుడు కూడ వారి పద్ధతి వలన తల్లడిలి అచేతనముగా లొంగిపోయేవారు. బాధ్యతల విషయంలో ఎంతో కఠినముగా వ్యవహరించేవారు. అందుకు భిన్నముగా చూసినచో మీరు చాలా సున్నిత స్వభావం గలవారు, మీ పదవిదారులు మీ సున్నితత్వం నుండి స్వార్థ ప్రయోజనాన్ని పొందుటకు వారికి ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. వారు చేస్తున్న ఆకృత్యాల గురించి మీకు ఎలాంటి సమాచారమే లేదు. ఖిలాఫత్ కార్యాలయం నుండి వెలువడిన ఆదేశాలకు అనుగుణముగానే ఆ పదవి దారులు అలా చేయుచున్నారని ప్రజలు భావిస్తున్నారు. అలా అన్ని రకాల చెడులకు మీరే కారణమని ప్రజలు భావిస్తున్నారు అని సమాధానం ఇచ్చారు.

ఈజిప్టీయులు హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటిని ముట్టడించినప్పుడు వారు చాలా కఠినముగా వ్యవహరించారు. వారిని భోజనం, మంచినీరు వంటి వాటి నుండి కూడ అడ్డుకున్నారు. విషయం తెలియగానే హజ్రత్ అలీ రజి వారి వద్దకు వెళ్ళి మీరు చేస్తున్న ముట్టడి ఇస్లాం విధానములలోనే కాకుండా మానవత్వపు దృష్టిలో కూడ సరికాదు. అవిశ్వాసులు కూడ ముసల్మానులను బంధించినచో వారికి భోజనం మంచినీటి ఏర్పాట్లు చేస్తారు. హజ్రత్ ఉస్మాన్ రజిను గూర్చి తెలియజేస్తూ వారు మీకు ఎలాంటి నష్టాన్ని కల్గించారు?. ఎందుకు మీరు వారి పట్ల ఇంత కఠినముగా వ్యవహరిస్తున్నారు? అని వారిని హెచ్చరించారు. కాని ముట్టడి చేసిన వారు హజ్రత్ అలీ రజి సలహాలను గౌరవించక పోగా, వారు ఆ ముట్టడిలో ఎలాంటి తగ్గుదల చేయలేదు. అందుకు హజ్రత్ అలీ రజి కోపంతో తమ తలపాగను అక్కడే విసిరి ఇంటికి తిరిగి వచ్చారు. (సీరతుస్సహాబ సంపుటి 1, పుట 207-208, అమీరుల్ మోమినీన్ హజ్రత్ అలీ ముర్తజా రజి ఇస్లామి కుతుబ్ ఖాన ఉర్దు బాజార్, లాహోర్)

దుష్టులు హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటిని ముట్టడిచేసి వారికి మంచినీళ్ళు కూడ చేరకుండా అడ్డుకోసగారు. అప్పుడు హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటిపై నుండి తొంగిచూస్తూ, మీలో అలీ రజి ఉన్నాడా? అని అడుగగా, ప్రజలు లేరని సమాధానం ఇచ్చారు. మీలో సఅద్ రజి ఉన్నాడా? అని మరల అడుగగా, వారికి ఎలాంటి సమాధానం రాలేదు. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి కొంత సమయం మౌనంగా ఉండి ఎవరైనా హజ్రత్ అలీ రజితో మంచినీళ్ళు పంపించమని చెప్పండి అని కోరారు. హజ్రత్ అలీ రజికు ఈ విషయం తెలియగానే మూడు తోలు సంచులలో నీటిని నింపి హజ్రత్ ఉస్మాన్ రజికు పంపించారు. కాని ద్రోహులు ఆ నీటిని వారికి అందకుండా అడ్డుకోవడం వలన ఆ నీటి సంచులు హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటికి చేరుకోలేక పోయాయి. వాటిని తీసుకోకుండా అడ్డుకున్నారు. ఆ నీటి సంచులను చేరవేయు క్రమంలో బనూ హాషిమ్ మరియు బనూ ఉమయ్య తెగల అనేక మంది సేవకులు గాయపడ్డారు. చివరికి ఏదో ఒక విధముగా హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటికి ఆ నీటిని చేరవేశారు.

హజ్రత్ ఉస్మాన్ రజిను హతమార్చాలనే కుట్రకు దారి తీసారనే

విషయం హ|జ్రత్ అలీరజికు తెలియగానే వారు వెంటనే తమ ఇరువురు కుమారులైన ఇమాం హసన్ రజి మరియు ఇమాం హుస్సైన్ రజిలకు ఖడ్గాలు ఇచ్చి మీరు వెళ్ళి హ|జ్రత్ ఉస్మాన్ రజి ఇంటి ద్వారము ముందు కాపల కాయమని ఆదేశించారు. అంతేగాకా ఏ ద్రోహి కూడ వారి రజి వరకు చేరకుండా జాగ్రత వహించండి అని గట్టిగా హెచ్చరించారు. వారిని చూసి ద్రోహులు హ|జ్రత్ ఉస్మాన్ రజి ఇంటి గుమ్మంపై బాణాలు విసరసాగారు. వాటి ఫలితముగా హ|జ్రత్ హసన్ రజి మరియు ముహమ్మద్ బిన్ తల్హా రజి ఇరువురుకి తీవ్ర గాయాలైనాయి. ఆ సమయంలో ముహమ్మద్ బిన్ అబూబకర్ తన మరో ఇద్దరు మిత్రులతో కలసి ఒక అన్సారి ఇంటిపై నుండి ఎవరికి కనిపించకుండా హ|జ్రత్ ఉస్మాన్ రజి ఇంట్లోకి చేరి హ|జ్రత్ ఉస్మాన్ రజిను హతమార్చారు. ఈ విషయం హ|జ్రత్ అలీ రజికు తెలియగానే వెంటనే వారు వచ్చిచూడగా హ|జ్రత్ ఉస్మాన్ రజి అమరులైనారు. ఆపై మీరు ఇరువురు హ|జ్రత్ ఉస్మాన్ రజి ఇంటి గుమ్మం వద్ద కాపల కాస్తున్నప్పుడు శత్రువులు ఎలా వారిని హతమార్చారు అని ప్రశ్నిస్తూ హ|జ్రత్ అలీ రజి హ|జ్రత్ హసన్ రజిను చెంపదెబ్బ కొట్టారు, ఆపై హ|జ్రత్ హుస్సైన్ రజి యదపై ఒక్కటి వేశారు. ముహమ్మద్ బిన్ తల్హా రజి మరియు అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ రజిను గట్టిగా మందలించారు. ఆ కోపంలోనే వారు రజి ఇంటికి చేరుకున్నారు.

(తారీఖుల్ ఖులఫాఅ జలాలొద్దీన్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూ బకర్ సుయూతి పుట 123-124, దారుల్ కుతుబుల్ అరబి బెహ్రూత్ లిబ్నాన్ 1999).

షద్దాద్ బిన్ ఔస్ ఈవిధముగాఉల్లేఖించారు: అద్దార్ రోజున హ|జ్రత్ ఉస్మాన్ రజి ముట్టడిని ద్రోహులు చాలా కఠినతరం చేశారు. అద్దార్ అనగా ద్రోహులు హ|జ్రత్ ఉస్మాన్ రజి ఇంటిని ముట్టడి చేసి వారిని అత్యంత కఠినముగా అమరుడిని చేసిన రోజు. ఆ రోజున హ|జ్రత్ ఉస్మాన్ రజితమ ఇంట్లో నుండి బయటికి తొంగి చూశారు.ఆపై ఓ దేవుని దాసులారా! అని పిలిచారు. కథకుడు ఇలా అన్నారు. అందుకు హ|జ్రత్ అలీ రజి వారి ఇంట్లో నుండి బయటికి రావడాన్ని నేను చూశాను. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తలపాగను చుట్టుకున్నారు. తమ ఖడ్గాన్ని చేతపట్టుకొని ముందుకు వచ్చారు. వారి ముందు ముహాజిర్లు మరియు అన్సార్‌ల ఒక బృందం కూడ కదలసాగింది. ఆ బృందంలో హ|జ్రత్ హసన్ రజి మరియు హ|జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి కూడ ఉన్నారు. అలా వారు ఆ ద్రోహులపై దాడి చేసి వారిని అక్కడి నుండి పారద్రోలారు. ఆ తరువాత వారు హ|జ్రత్ ఉస్మాన్ రజి ఇంట్లోకి వెళ్ళి ఇలా విన్నవించుకున్నారు. ఓ అమీరుల్ మోమినీన్! మీకు శుభములు కలుగును గాకా!, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ధార్మిక ప్రగతి మరియు పటిష్టత వారు తమ అనుచరుల సహాయంతో అవిశ్వాసులపై యుద్ధం చేసినప్పుడు లభించాయి. దేవుని ప్రమాణం! ఈ ద్రోహులు తప్పకుండా మిమ్ములను హతమార్చాలనే సంకల్పంతో ఉన్నారు. కావున మీరు మాకు వారితో పోరాడుటకు అనుమతిని ఇవ్వండి అని కోరుకున్నారు. అందుకు హ|జ్రత్ ఉస్మాన్ రజి దేవుడు సత్యమని భావించిన ప్రతి ఒక్కరు, ఆపై వారికి నాపై హక్కు ఉన్నదని అంగీకరించు ప్రతిఒక్కరికి నేను తెలియ జేయునదేమనగా, దేవుని కొరకైన మీరు నా కోసం ఎలాంటి చిన్న రక్తపు చుక్కను కార్చకండి, నా కోసం మీ రక్తాన్ని వృధాచేసుకోకండి అని అన్నారు. హ|జ్రత్ అలీ మరల విన్నవించుకున్నారు. అందుకు హ|జ్రత్ ఉస్మాన్ రజి మొదట ఇచ్చిన సమాధానమునే ఇచ్చారు. కథకుడు ఇలా తెలిపారు: ఆ తరువాత హ|జ్రత్ అలీ రజి హ|జ్రత్ ఉస్మాన్ రజి ఇంట్లో నుండి బయటికి వస్తూ ఇలా దుఆ చేస్తుండగా నేను చూశాను, విన్నాను. ఓ అల్లాహ్ ! మేము మా వంతుగా అన్ని రకాల ప్రయత్నాలు చేశాము. ఆ తరువాత వారు మస్జిద్‌కు చేరుకున్నారు. నమాజ్ సమయమైనది. ప్రజలు ఓ అబూల్ హసన్ రజి! మీరు ముందుకు వచ్చి నమాజ్ చదువించండి అని కోరగా అందుకు హ|జ్రత్ అలీ రజి ఇమాం కట్టడి చేయబడిన స్థితిలో ఉండగా నేను మీకు ఎలా నమాజ్ చదువించగలను? అని వారికి సమాధానం ఇచ్చి, వారు ఒంటరిగానే నమాజ్ చదువి తిరిగి ఇంటికి వెళ్ళిపోయారు. ఆ తరువాత హ|జ్రత్ అలీ రజి కుమారుడు వచ్చి హ|జ్రత్ అలీ రజితో ఓ నా తండ్రి! శత్రువులు హ|జ్రత్ ఉస్మాన్ రజి ఇంటిపై దాడి చేస్తున్నారు అని తెలిపారు. అందుకు హ|జ్రత్ అలీ రజి ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్ అని పలికారు. దేవుని ప్రమాణం వారు తప్పకుండా హ|జ్రత్ ఉస్మాన్ రజిను హతమార్చెదరు. హ|జ్రత్ ఉస్మాన్ రజి ఎక్కడ ఉన్నాడు అని ప్రజలు హ|జ్రత్ అలీ రజిను అడుగగా అనగా అమరుడైన తరువాత దేవుని ప్రమాణం వారు రజి స్వర్గంలో ఉన్నారు అని హ|జ్రత్ అలీ రజి సమాధానం ఇచ్చారు. అలా వారు రజి మూడు సార్లు పలికారు.

(రియాజ్ న్నజర్ ఫి మనాఖిబు అషర్, సంపుటి 3, పుట 68-69, అల్ బాబ్ స్సాలిస్. ఫి మనాకిబ్ అమీరుల్ మోమినీన్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి యల్లాహు అన్‌హు, అల్ ఫజలుల్ హాది అష్రాఈ, ఫి మఖ్తల వ మా యతఅల్లఖు బిహి, దారుల్ త తబ్ ఇల్మియత్ 1984).

ద్రోహులు మదీనాను ముట్టడి చేసిన సంఘటనను గూర్చి హ|జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఈ విధముగా తెలిపారు: "ఈజిప్టియనులు హ|జ్రత్ అలీ రజి వద్దకు చేరుకున్నారు, ఆ సమయంలో హ|జ్రత్ అలీ రజి మదీనా సరిహద్దులో సైనిక బృందంతో కాపల కాస్తున్నారు. ఈజిప్టియన్‌లను అంతమొందించుటకు సిద్ధముగా ఉన్నారు. వారు హ|జ్రత్ అలీ రజి వద్దకు చేరుకొని ఇలా విన్నవించుకున్నారు. హ|జ్రత్ ఉస్మాన్ రజి నిర్వాహణ లోపాల వలన నేడు ఖిలాఫత్‌కు వారు అర్హులు కారు, కావున మేము వారిని వేరు చేయుటకు వచ్చాము. వారి తరువాత మీరు ఆ బాధ్యతను చేపట్టుతారని ఆశిస్తున్నాము అని విన్నవించుకున్నారు. వారి మాటలను విన్న తరువాత ధార్మిక పౌరుషంతో హ|జ్రత్ అలీ రజి ఆ శత్రువులను చీదరించుకున్నారు. ఒక ధార్మిక పరుడికి ఉండవలసిన పౌరుషం వారికి ఉన్నది. ఆపై వారిపట్ల చాలా కఠినముగా వ్యవహరించారు. జుల్ మర్వా మరియు జుఖషబ్ ప్రాంతంలో డేరాలు వేసుకున్న వారిని గూర్చి (అనగా వారు డేరాలు వేసుకున్న ప్రాంతం అది) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి సత్పుర్షులందరికి తెలుసు. వారిని హుజూర్ (స) శపించారు. (అల్ బదాయత్ వ నిహాయతు సంపుటి 7, పుట 174, ప్రచురణ బెహ్రూత్ 1966) కావున దేవుడు మిమ్ములను నాశనం చేయును, కావున మీరు ఇక్కడి నుండి వెళ్ళిపోండి అని హెచ్చరించారు. అందుకు వారు సరే మంచిది మేము వెళ్ళిపోతాము అని చెప్పి వారు అక్కడి నుండి వెళ్ళిపోయారు.

(ఇస్లాం మే ఇఖ్తిలాఫాత్ కా ఆఘాజ్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 4, పుట 299).

హ|జ్రత్ ఉస్మాన్ రజి మరణం మరియు హ|జ్రత్ అలీ రజి ఖలీఫాగా బైఅత్ తీసుకొను ఘట్టాలను గూర్చి గతంలో కూడ ఒక సందర్భములో సంక్షిప్తముగా వివరించడం జరిగింది. మొత్తానికి ఇక్కడ కూడ మరల సంక్షిప్తముగా మీ ముందు ఆ ఘట్టాలను వివరిస్తాను. హ|జ్రత్ ఉస్మాన్ రజి వీరమరణం పొందిన తరువాత ప్రజలందరు హ|జ్రత్ అలీ రజి వద్దకు పరుగెత్తుకుంటూ వచ్చారు. వారిలో అనుచరులు మరియు ఇతరులు కూడ ఉన్నారు. వారందరు అలీ రజిను తమ అమీరుల్ మోమినీన్ అని అంగీకరించసాగారు. వారి వద్దకు వారి ఇంటికి చేరుకున్నారు. ఆపై మేము మీ బైఅత్ చేస్తాము. కావున మీరు మీ చేతిని ముందుకు చాపండి అని కోరారు. ఎందుకనగా అందరి కంటే ఎక్కువ మీరే ఖలీఫాకు అర్హులు అని ప్రకటించారు. అందుకు హ|జ్రత్ అలీ రజి ఇది మీ పని కాదు. ఖలీఫాను ఎన్నుకొను బాధ్యత బదర్ అనుచరులది అని సమాధానమిచ్చారు. కావున బదర్ అనుచరులు ఎవరిని ఖలీఫాగా ఎన్నుకుంటారో వారే ఖలీఫా అని తెలిపారు. అందుకు ప్రజలందరు హ|జ్రత్ అలీ రజి వద్దకు చేరుకొని మేము ఇతరులను మీ కంటే అర్హులుగా భావించడం లేదు. కావున మీరు మీ చేతిని ముందుకు తీసుకరండి మేము బైఅత్ చేస్తాము అని విన్నవించుకున్నారు. అందుకు హ|జ్రత్ అలీ రజి తల్హా రజి, జుబైర్ రజిలు ఎక్కడ ఉన్నారు? అని ప్రశ్నించారు. ఆ తరువాత అందరి కంటే ముందుగా హ|జ్రత్ తల్హా రజి నోటి పూర్వకముగా బైఅత్ చేశారు. ఆ తరువాత అందరి కంటే ముందుగా హ|జ్రత్ సఅద్ రజి చేతిపై బైఅత్‌చేశారు. హ|జ్రత్ అలీ రజి ఈ దృశ్యాన్ని చూసి మస్జిద్‌కు చేరుకున్నారు. ఆపై మెంబర్‌పై నిలబడ్డారు. హ|జ్రత్ తల్హా రజి హ|జ్రత్ అలీ రజి వద్దకు చేరుకోవడం కోసం మెంబర్ ఎక్కారు. ఆ తరువాత బైఅత్ చేశారు, వారి తరువాత హ|జ్రత్ జుబైర్ రజి బైఅత్ చేశారు, ఆ తరువాత అనుచరులు రజిలు ఒక్కొక్కరుగా బైఅత్ చేశారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ లి ఇబ్నే కసీర్ సంపుటి 4, పుట 107, జికర్ అలీ బిన్ అబూ తాలిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2008).

హ|జ్రత్ ఉస్మాన్ రజి వీర మరణం పొందిన తరువాత జరిగిన ఘట్టాలను గూర్చి హ|జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. హ|జ్రత్ ఉస్మాన్ రజిను అమరుడిని చేసిన తరువాత ద్రోహులు బైతుల్ మాల్ సంపద మొత్తం దోచుకున్నారు. అంతేగాకా వారిని ఎదురించినచో ప్రాణాలు తీస్తాము అని భయపెట్టారు. ప్రజలు ఏకం కాకుండా చూశారు. ఎవరిని కూడ ఏకం కాకుండా చర్యలు తీసుకున్నారు. నేడు పాటిస్తున్న 144వ సెక్షన్‌ను వారు ఆనాడు పాటించారు. మదీనా చుట్టు గట్టి పటిష్టతను ఏర్పాటు చేశారు. ఎవరిని కూడ బయటికి వెళ్ళనివ్వలేదు. కరుఫ్యూ వలే విధించారు. చివరికి

హజ్రత్ అలీ రజితో ప్రేమాభిమనాలు ఉన్నాయని ప్రకటన చేసినవారే హజ్రత్ అలీ రజిను కూడ బయటికి రాకుండా అడ్డుకున్నారు. అంతేగాకా మదీనాలో దోపిడి చేశారు. ఒకవైపు ఈ విధముగా ఉండగా రెండవవైపు శత్రువులు తమ కుంచిత స్వభావాన్ని ఈ విధముగా చూపారు. అనగా హజ్రత్ ఉస్మాన్ రజి వంటి ఒక పుణ్యాత్ముని , రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎల్లప్పుడు ప్రశంసించే ఆ మహాత్ముని అమరుడిని చేసిన తరువాత కూడ మౌనంగా కూర్చోలేదు. మూడు నాలుగు రోజుల వరకు వారిని సమాధి చేయనివ్వలేదు. చివరికి కొంత మంది అనుచరులు కలసి రాత్రివేళ రహస్యముగా వారిని సమాధి చేశారు. హజ్రత్ ఉస్మాన్ రజితో పాటు కొందరు సేవకులు కూడ వీరమరణం పొందారు. వారి శవాలను కూడ సమాధి చేయకుండా అడ్డుకున్నారు. అంతేగాకుండా వారి శవాలను కుక్కల ముందు విసిరి వేశారు. హజ్రత్ ఉస్మాన్ రజి మరియు వారి బానిసల పట్ల ఈవిధముగా వ్యవహరించిన తరువాత ఆ దుర్మార్గులు అమాయకులైన మదీనా ప్రజలను భయబ్రాంతులకు గురి చేశారు, ఫలితముగా అనుచరులు కూడ మదీనాను వీడి ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోయారు. ఐదు రోజుల వరకు ఇలాగే కొనసాగింది. మదీనాకు నాయకులు ఎవరు లేరు. శత్రువులే ఎవరో ఒకరిని ఖలీఫాగా ప్రకటించాలని ప్రయత్నించారు. ఫలితముగా వారికి అనుకూలముగా ఉన్న వ్యక్తితో తమకు ఇష్టం వచ్చినట్లు చేయించుకోవచ్చని భావించారు. కాని హజ్రత్ ఉస్మాన్ రజిను హతమార్చిన బృందానికి ఖలీఫాగా వ్యవహరించడం ఎవరికి ఇష్టం లేకుండెను. దుష్టులు హజ్రత్ తల్హా రజి మరియు జుబైర్ రజిల వద్దకు పదే పదే వెళ్ళారు. వారిని ఖలీఫాగా నిలబడమని కోరారు కాని వారు అందుకు తిరస్కరించారు. వారు తిరస్కరించిన తరువాత ముసల్మానులు వారిని కాకుండా మరెవరిని కూడ ఖలీఫాగా ఎన్నుకోవడానికి సిద్ధముగా లేరని గ్రహించిన దుష్టులు ఇంకా కఠినముగా వ్యవహరించడం ప్రారంభించారు. ఎందుకనగా ఒకవేళ ఖలీఫా ఎవరు లేనిచో ముస్లిం ప్రపంచం వారిని వదిలి పెట్టదని, వారికి వ్యతిరేకముగా ఒక తూఫాన్‌ను సృష్టిస్తుందని గ్రహించారు. అందుకు వారు రెండు రోజులలో మీరు ఖలీఫాను ఎన్నుకోవాలని, లేనిచో అలీ రజి, తల్హా రజి, జుబైర్ రజి వంటి ప్రముఖులను కూడ హతమారుస్తాము అని ప్రకటించారు. అందుకు మదీనా ప్రజలు భయ బ్రాంతులకు గురైనారు. హజ్రత్ ఉస్మాన్‌రజిను హతమార్చినవారు తమతో, తమ భార్య పిల్లలతో ఏ విధముగా వ్యవహరిస్తారో అని భయపడ్డారు. కావున వారు హజ్రత్ అలీ రజి వద్దకు చేరుకొని ఖలీఫాగా నిలబడమని కోరారు. అందుకు వారు తిరస్కరించారు. ఒకవేళ నేను ఖలీఫాగా ఎన్నుకోబడినచో నేనే హజ్రత్ ఉస్మాన్ రజిను హత్య చేయించానని ప్రజలు భావిస్తారు. కావున నేను ఆ అవమాన భారాన్ని మోయలేను అని తెలిపారు. ఈ సమాధానమే హజ్రత్ తల్హా రజి మరియు జుబైర్ రజిలు కూడ ఇచ్చారు. ఇతర అనుచరులలో ఎవరిని కూడ ఖలీఫాగా నిలబడమని కోరినా వారందరు పై విధముగానే సమాధానం ఇచ్చారు. అందరు తిరస్కరించారు. చివరికి అందరు కలసి హజ్రత్ అలీ రజి వద్దకు వచ్చి ఏదో ఒక విధముగా మీరే ఆ భారాన్ని మోయమని విన్న వించుకున్నారు. అందుకు వారు మీరందరు మస్జిద్‌లో ఏకమై నన్ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించినచో నేను ఆ భారాన్ని మోస్తాను అని ప్రకటించారు. మొత్తానికి ప్రజలందరు ఏకమై వారిని అంగీకరించారు. కాని కొందరు మాత్రం తిరస్కరించారు. హజ్రత్ ఉస్మాన్ రజిను హతమార్చిన వారితో ప్రతికారం తీర్చుకోనంత వరకు మేము ఏ ఖలీఫా బైఅత్ చేయము అని ప్రకటించారు. కాని అలా పట్టుబట్టిన వారి సంఖ్య చాలా తక్కువగా ఉన్నది. మొత్తానికి హజ్రత్ అలీ రజి ఖలీఫాగా ఎన్నుకోబడడాన్ని వారు అంగీకరించారు కాని వారికి ఉన్న భయమే వారిని కంపించునట్లు చేసింది. అనగా ముస్లిం దేశాల ప్రజలందరు హజ్రత్ అలీ రజియే హజ్రత్ ఉస్మాన్ రజిను హత్య చేయించారని ప్రచారం చేసారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు: ఒకవేళ హజ్రత్ అలీ రజి ప్రత్యేకతలన్ని ఒకవైపు పెట్టి, మరోవైపు కేవలం ఈ విషయాన్నే చూసినచో అనగా అంతటి భయంకరమైన స్థితిలో కూడ వారు ఖలీఫాగా బాధ్యతలు స్వీకరించుటకు సిద్ధం కావడం వారి అసాధారణమైన ధైర్యానికి గొప్ప నిదర్శనం. వారు తమ వ్యక్తిత్వాన్ని, గౌరవాన్ని ఇస్లాం కొరకు లెక్కచేయక పోవడం చాలా గొప్ప ప్రశంసనీయమైన ఆంశం. వారు ఎంతో గొప్ప భారాన్ని ఎత్తుకున్నారు. (వాఖియాతే ఖిలాఫత్ ఉలువ్వి, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 4, పుట 635-637).

హజ్రత్ ఉస్మాన్ రజి అమరత్వము తర్వాత సంభవించిన సంఘటనల గురించి మరొక చోట ప్రస్తావిస్తు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లనిరి. ఒకట్రెండు రోజులు దోపిడీలు బాగా జరిగినవి. కాని ఈ ఉత్సాహము చల్లబడిన తర్వాత తిరుగబాటు దారులకు తమ అంతము గురించి ఆందోళన కలిగినది. ఇప్పుడు ఏమి జరుగునోనని వారు భయపడిరి. హజ్రత్ ముఆవియా చాలా అద్భుతమైన వ్యక్తి అయినందున వారు తప్పక ఈ హత్యకు ప్రతీకారము తీసుకుంటారని కొందరు సీరియా వైపు పయనమైనారు. అక్కడికి చేరుకొని హజ్రత్ ఉస్మాన్ రజి అమరులైనారని, వారి ప్రతీకారము ఎవరు తీసుకోవడం లేదని వారే స్వయంగా మొత్తుకోవడం మొదలు పెట్టారు. కొందరు పరుగెత్తుకొంటూ మక్కా మార్గములో హజ్రత్ జుబైర్ రజి, హజ్రత్ అయిషా రజిను కలిసి ఇస్లాం ఖలీఫా అమరులైనారు, అయినను ముస్లిములు మౌనముగా వున్నారు, ఇదెంతటి దౌర్జన్యము అని అన్నారు. కొందరు పరుగెత్తుకొని హజ్రత్ అలీ రజి వద్దకు చేరుకొని ఇది ఆపద సమయము, ఇస్లామీయ ప్రభత్వము పడిపోయే ప్రమాదముంది, కనుక మీరు బైఅత్ తీసుకోండి, తద్వారా ప్రజల భయము అంతమై, శాంతి, భద్రతలు ఏర్పడునని అన్నారు. మదీనాలో వున్నటువంటి అనుచరులు కూడ ఏకగ్రీవంగా ఇదే సలహా ఇచ్చారు. అనగా ఇప్పుడు మీరు ఈ భారమును ఎత్తుకోండి, ఫలితముగా పుణ్యము, దైవ ప్రసన్నతకు కారణమగును. నలు వైపుల వారిపై ఒత్తిడి చేయబడినప్పుడు అనేక సార్లు నిరాకరించిన తర్వాత వారు విధిలేక ఈ బాధ్యతను ఎత్తుకొని, బైఅత్ స్వీకరించిరి. హజ్రత్ అలీ రజి చేసిన ఈ పని చాలా వివేకముతో కూడి వుండెననుటలో అనుమానము లేదు. అప్పుడు వారు బైఅత్ తీసుకోక పోయినచో వారికి హజ్రత్ ముఆవియహ్ రజికు మధ్య జరిగిన యుద్ధము కంటే ఎక్కువ నష్టము ఇస్లాంకు కలిగేది. (అన్వారే ఖిలాఫత్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 3, పుట 197-198).

ఈ ఫలితమును హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి వెల్లడించారు. మరల వారిట్లనిరి. అనగా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి. హజ్రత్ అలీ రజియల్లాహు తఆలా అన్‌హు బైఅత్‌ను తిరస్కరించారని హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజినఋ గురించి చెప్పుట మంచి విషయము కాదని గుర్తుంచుకోవలెను. ఈ బైఅత్ అంత సులభంగా, అంగీకారముతో చేయబడలేదు. దీని వివరణను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లు ప్రస్తావించారు. అనగా బైఅత్‌ను తిరస్కరించి హజ్రత్ ఆయిషా రజితో కలిసిపోయి లేదా వారికి విరుద్ధంగా యుద్ధము చేశారని వ్రాయుట పొరపాటని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి తెలిపారు. ఇది తప్పుడు సూచన, చరిత్ర పట్ల అవగాహనరాహిత్య ఫలితమే. ఇలా జరగ లేదు. చరిత్ర పుస్తకములు ఏకగ్రీవంగా ఇట్లు సాక్ష్యమిస్తున్నాయి. హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజి ఇష్టపూర్వకంగా హజ్రత్ అలీ రజి బైఅత్ చేయలేదు. వారితో బలవంతంగా బైఅత్ చేయించబడెను. కావున ముహమ్మద్ రజి, తల్హా రజి అనే ఇద్దరు కథకులు తబ్రి చరిత్ర పుస్తకములో ఇట్లు తెలిపిరి. హజ్రత్ ఉస్మాన్ రజి అమరులైనప్పుడు శాంతి స్థాపన, పీడనము అంతమగుటకు త్వరగా మరొకరిని ఖలీఫాగా నియమించుకోవాలని ప్రజలు అభిప్రాయపడిరి. తుదకు ప్రజలు హజ్రత్ అలీ రజి వద్దకు చేరుకొని బైఅత్ స్వీకరించాలని వేడుకొనిరి. మీరు నా బైఅత్ చేయదలచుకున్నచో సదా నాకు మీరు విధేయులుగా వుండాలని హజ్రత్ అలీ రజి సూచించిరి. ఈ విషయమును మీరు అంగీకరించినచో నేను మీ బైఅత్ తీసుకొనుటకు సిద్ధముగా వున్నాను. లేనిచో మరొకరిని ఖలీఫాగా ఎన్నుకోండి. నేను ఎల్లప్పుడు అతనికి విధేయునిగా వుంటాను. మీ కంటే ఎక్కువ నేను విధేయత వహించెదను. మీ విధేయత మాకు అంగీకారమే అని వారు చెప్పారు. ఇంకా ఆలోచించుకోండని హజ్రత్ అలీ రజి చెప్పారు. కావున వారు మరల ఆలోచించుకొని హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజి బైఅత్ చేసినచో అందరు హజ్రత్ అలీ రజి బైఅత్ చేస్తారని నిర్ణయించుకొన్నారు. వారు హజ్రత్ అలీ రజి బైఅత్ చేయనంత వరకు పూర్తిగా శాంతి ఏర్పడదని వారు భావించారు. కనుక హకీమ్ బిన్ జబ్లను కొందరు వ్యక్తులతో పాటు హజ్రత్ జుబైర్ రజివైపు, మాలిక్ అష్తర్ రజిను కొందరి వ్యక్తులతో పాటు హజ్రత్ తల్హా రజివైపు పంపిరి. వారు ఖడ్గముల నీడన వారితో బలవంతంగా బైఅత్ తీసుకొనిరి. అనగా వారు ఖడ్గములు చూపుతు వారి ముందట నిలబడి హజ్రత్ అలీ రజి బైఅత్ చేసినచో మంచిది లేనిచో ఇప్పుడే మేము మిమ్ములను చంపి వేస్తామని అనిరి. కావున వారు విధిలేక అంగీకారము తెలిపిన తర్వాత వీరు తిరిగి వచ్చేసిరి. రెండవ రోజు హజ్రత్ అలీ రజి వేదికపై నిలబడి ఇట్లనిరి. ఓ ప్రజలారా! మీరు నిన్న నాకు ఒక సందేశము పంపారు. మీరు ఇంకా ఆలోచించుకోండని నేను మీకు చెప్పి వుంటిని. మీరు ఆలోచించుకున్నారా! నిన్నటి నా మాటపై మీరు నిలుస్తున్నారా? అదే మాటపై మీరు వున్నచో మీరు నాకు సంపూర్ణ విధేయత వహించవలసి వుంటుందని గుర్తుంచుకోండి. అప్పుడు మరల వారు హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజి వద్దకు చేరుకొని వారిని బలవంతంగా తీసుకొచ్చారు.

కథనములో స్పష్టముగా ఇట్లు వ్రాసి వుంది. వారు హజ్రత్ తల్హా రజి వద్దకు చేరుకున్నప్పుడు మీరు బైఅత్ చేయాలని వారితో అన్నప్పుడు వారిట్లు సమాధానమిచ్చారు. **ఇన్నీ ఇన్నమా ఉబాయివు కర్‌హన్** అనగా చూడండి! నేను సంతోషముతో కాకా బలవంతంగా బైఅత్ చేస్తున్నాను. ఇదే విధంగా హజ్రత్ జుబైర్ రజి వద్దకు ప్రజలు చేరుకొని, బైఅత్ చేయాలని అన్నప్పుడు వారు కూడ ఇలాగే సమాధానమిచ్చారు. **ఇన్నీ ఇన్నమా ఉబాయివు కర్‌హన్** అనగా చూడండి మీరు బైఅత్ కొరకు నన్ను బలవంతము పెడుతున్నారు. నేను హృదయపూర్వకంగా బైఅత్ చేయడం లేదు అని అన్నారు. ఇంకా అబ్దుర్రహ్మాన్ బిన్ జంబద్ తమ తండ్రి ద్వారా ఇట్లు ఉల్లేఖించారు. హజ్రత్ ఉస్మాన్ రజి హత్య తర్వాత అష్తర్ తల్హా రజి వద్దకు చేరుకొని, బైఅత్ చేయాలని అనిరి. ప్రజలు ఎలా స్పందిస్తారో నేను ఇంకా వేచి చూడాలనుకుంటున్నాను. కావున నాకు కొంత వ్యవధి ఇవ్వండని వారనిరి. కాని వారు వదలక **జాఅ బిహీ యతుల్లుహు తల్లన్ అనీఫా** అనగా మేకను గుంజినట్లు వారిని భూమిపై గట్టిగా గుంజుకుంటు తీసుకొచ్చారు. (ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 18, పుట 300-302).

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లు వివరించారు. పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అనుచరులు హజ్రత్ తల్హా రజి పరస్పర విభేదము వలన హజ్రత్ అలీ రజికి పోటీగా నిలబడిరి. ఇందులో నేను తప్పు చేస్తున్నానని వారికి అర్థమైనప్పుడు వారు యుద్ధ మైదానము వీడి బయటికి వచ్చేసారు. ఇప్పుడు ఇక్కడ ఆ సంఘటన మొదలవుతుంది. అనగా తల్హా రజి బైఅత్ చేయలేదు, పోటీకి సిద్ధమైనారు. వారు వివరములు వెల్లడిస్తున్నారు. మొదట బలవంతంగా బైఅత్ చేసిరి, కాని తర్వాత పోటీకి సిద్ధమైనారు. తర్వాత అవకాశము లభించినప్పుడు విభేదించారు, అనంతరం యుద్ధము కూడ సంభవించెను. కాని తర్వాత వారికి విషయము అవగతమైనప్పుడు హజ్రత్ అలీ రజి సత్యముపై వున్నారని భావించి యుద్ధ మైదానము వీడి వచ్చేసారు. దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లు వ్రాసిరి. వారు తిరిగి ఇంటికి వెళ్తుండగా, హజ్రత్ అలీ రజి సైన్యములో వున్నటువంటి ఒక క్రూరమైన మనిషి దార్లో వెళ్తుండగా వారిని హత్య చేశాడు. అనంతరం బహుమానమును ఆశిస్తు మీ శత్రువైన తల్హాను నేను హత్య చేశానని మీకు శుభవార్త ఇస్తున్నానని అనెను. పవిత్ర ప్రవక్త తరపున నీకు నరకపు శుభవార్త ఇస్తున్నానని హజ్రత్ అలీ రజి బదులిచ్చారు. తల్హా రజిను ఒక నరకవాసి హత్య చేయునని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పుతుండగా నేను విన్నాను అని అన్నారు.

(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 26, పుట 385)

ఇటువంటి మరో సంఘటనను తెలుపుతు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లనిరి. హాకిమ్ ఇట్లు తెలిపిరి. సౌర్ బిన్ మజ్‌జ నాతో ఇట్లు చెప్పెను. జమల్ యుద్ధము రోజున నేను తల్హా రజి వద్ద నుండి వెళ్ళాను. వారు మృత్యువుతో పోరాడుతున్నారు. అతడు గాయపర్చినప్పుడు తుది క్షణాలు గడుస్తుండెను. నువ్వు ఏ వర్గమునకు చెందినవాడవని నన్ను వారు ప్రశ్నించారు. నేను హజ్రత్ అమీరుల్ మోమినీన్ పక్షములోని వాడనని నేను తెలిపితిని. అయితే నువ్వు చెయ్యి ముందుకు చాపుము నేను బైఅత్ చేస్తానని అనిరి. అనంతరం వారు నా హస్తమున బైఅత్ చేసి, తుది శ్వాస విడిచారు. నేను వచ్చి జరిగిన సంఘటన మొత్తమును హజ్రత్ అలీ రజికి వివరించాను. ఇది విని వారిట్లనిరి. అల్లాహు అక్బర్. దైవ ప్రవక్త మాట ఎంత సత్యముగా తేలినది. నా బైఅత్ చేయకుండానే తల్హా రజి స్వర్గములో ప్రవేశించకూడదని అల్లాహ్ తఆలా సంకల్పించెను. (జీవించి వుండగానే స్వర్గ శుభవార్త పొందిన పది మందిలో వీరొకరు.) (అల్ ఖౌలుల్ ఫసల్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 2, పుట 318-319).

మొదట్లో బలవంతంగా బైఅత్ చేసినను మరణం కంటే ముందు పూర్తి సమ్మతితో బైఅత్ చేశారు. పుణ్యముండెను, అనుగ్రహముండెను. స్వర్గములో తీసుకెళ్తానని అల్లాహ్ తఆలా వాగ్దానము చేసివుండెను. కావున ఖిలాఫత్ బైఅత్ చేయకుండా వారు మరణించుటను అల్లాహ్ తఆలా ఇష్టపడలేదు. సమయము దొరికినప్పుడు వారు ఖిలాఫత్ బైఅత్ చేసిరి. ఈ సంఘటనలు ఇంకా కొనసాగుతున్నవి. తర్వాత ప్రస్తావింతును. ఇన్‌షాఅల్లాహ్.

నేడు మరల నేను అల్ జజాయిర్ (దీవుల) కొరకు అహ్మదీయుల కొరకు కూడ, పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు దుఆ చేయాలని పిలుపునివ్వదలచితిని. అల్లాహ్ తఆలా వారిని రక్షించుగాక! పాకిస్తాన్‌లో పరిస్థితులు చాలా కఠినముగా మారుతున్నాయి. అక్కడ కూడ ఒక ప్రభుత్వ న్యాయవాది వున్నాడు. అతడు పదే పదే మన అహ్మదీయులపై వాజ్యములు మోపుతున్నాడు. పాకిస్తాన్‌లో కూడ ఇలాగే ఇబ్బందులు సృష్టించబడుతున్నాయి. ఇబ్బందులు సృష్టిస్తున్న లేదా ఏదేని విధంగా వ్యతిరేకతకు పాల్పడుతున్న వారందరిని అల్లాహ్ తఆలా శిక్షించుగాక! ఇబ్బందులను ఎదుర్కొంటున్న అహ్మదీయుల పరిస్థితులను త్వరగా చక్కదిద్దుగాక! వారి కొరకు సౌకర్యములు, సౌలభ్యములను కల్పించుగాక! ఇచట నేను ఒక ముఖ్య విషయము చెప్పదలచినదేమనగా పాకిస్తాన్ అహ్మదీయులు దైఆల వైపు ఎంత శ్రద్ధ చూపవలెనో అంత శ్రద్ధ ఇంకా చూపడం లేదు. కావున గతము కంటే ఎక్కువ, మరీ ఎక్కువ దుఆల వైపు శ్రద్ధ చూపండి. అల్లాహ్ తఆలా త్వరగా మన ఈ కష్టములను దూరము చేసి సౌలభ్యలములను సృష్టించుగాక! ఇస్లాం స్వచ్ఛమైన సందేశమును మనము స్వతంత్రంగా పాకిస్తాన్‌తో పాటు ప్రపంచమంతటా అందించు వారమగుదము గాక!

నమాజుల తర్వాత నేను కొన్ని పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు కూడ చదివింతును. డా॥ తాహిర్ అహ్మద్ రబ్వా గారిది మొదటి జనాజ. వీరు చౌధ్రి అబ్దుర్రజ్జాఖ్ అమరుని కుమారులు. వీరు నవాబ్‌షాహ్ జిల్లా మాజీ అమీర్‌గా వుండిరి. 4 డిసెంబర్ తేదీన 60 స॥ల వయసులో గుండె నొప్పి వలన మృతి చెందారు. إِنَّا لِلّٰهِ وَإِنَّا إِلَيْهِ رَاجِعُونَ వీరు ప్రభుత్వ వైద్యులుగా వుండిరి. 1995 సం॥లో మొదటిసారి గుండె నొప్పి వచ్చింది. వఖ్ఫె జదీద్ ఆధ్వర్యములో నడుస్తున్న అల్‌మహ్దీ ఆసుపత్రిలో సేవలందించే ఉద్దేశముతో ఆరోగ్యము మంచిగా లేకున్నను ముట్టీకి తమ తబాదలా చేయించుకొనిరి. డాక్టర్ గారు కంటి స్పెషలిస్టుగా పని చేస్తుండిరి. ప్రతి రోజు సాయంత్రం, ఆదివారము అల్‌మహ్దీ చికిత్సాయములో కండ్ల రోగులకు చికిత్స చేసేవారు. అనగా సెలవు రోజులలో మహ్దీ చికిత్సాలయములో గడిపేవారు. క్రమం తప్పకుండా వైద శిబిరములలో పాల్గొనేవారు. కొన్ని సార్లు పగలంతా శస్త్ర చికిత్సలలో నిమగ్నమయ్యేవారు. థర్‌పార్కర్‌లో వారు అహ్మదీయులలోనే కాక జమాఅతేతర ప్రజల్లో కూడ చాలా ఆదరాభిమానములు పొంది యుండిరి. ప్రతి ఒక్కరు వారిని ఇష్టపడేవారు. వారికి గుండె శస్త్ర చికిత్స జరిగెను. చివరి సంవత్సరములలో రెండు మూడు సార్లు తీవ్ర ఇబ్బందులకు గురైరి. కాని థర్‌పార్కర్‌లో సేవలు కొనసాగించిరి. ముట్టీలో సుమారు 15 సం॥లు మానవ సేవలో వారు గడిపారు. పేదల పెన్నిధి, ఆతిథి మర్యాలలో ముందుండేవారు. ఖిలాఫత్, జమాఅత్ వ్యవస్థను చాలా గౌరవించేవారు. యవ్వనములో వసియ్యత్ చేసి వుండిరి. ప్రతి ఆర్థిక పిలుపులో అహమహమికతో పాల్గొనేవారు. అల్లాహ్ తఆలా మృతునితో కరుణ, క్షమాగుణముతో వ్యవహరించుగాక! స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి పిల్లలు కూడ వారి పుణ్యములను కొనసాగించుటకు అనుగ్రహము పొందుదురు గాక!

రెండవ జనాజ హబీబుల్లాహ్ మజ్‌హర్ వల్దు చౌధ్రి అల్లాహ్ దత్తా గారిది. హబీబుల్లాహ్ మజ్‌హర్ దైవ మార్గములో ఖైదీగా కూడ వుండిరి. అక్టోబర్ 24వ తేదీన 75 సంవత్సరముల వయసులో మృతి చెందారు. إِنَّا لِلّٰهِ وَإِنَّا إِلَيْهِ رَاجِعُونَ వీరి తండ్రి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు తఆలా అన్‌హు హస్తమున బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో ప్రవేశించిరి. చౌధ్రి హబీబుల్లాహ్ మజ్‌హర్ గారు ప్రభుత్వ శాఖలలో వివిధ పదవులలో విధులు నిర్వహించి, డైరెక్టర్ పదవిలో వుండగా పదవి విరమణ పొందిరి. జమాఅత్ కొరకు వారి సేవల కాలము సుమారు 50 సంవత్సరములు దాటినది. ఇందులో

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

వారు ఖాయిద్ మజ్లిస్ నుండి జయీమ్ అన్సారుల్లాహ్, విభిన్న జమాఅత్ పదవులతో పాటు, సదర్ జమాఅత్ మొదలగు సేవలందించిరి. ప్రవక్త అవమాన చట్టము 295 నేరాభియోగం వలన మరణ శిక్ష విధించబడిరి. ఒక అహ్మదీపై మోపబడిన మొదటి వాజ్యము చౌధ్రి హబీబుల్లాహ్ మజ్‌హర్ గారిపై మోపబడినది. అది 29 అక్టోబర్ 1991వ తేదీన షాహిద్‌రహ్ రక్షకభట నిలయములో మోపబడెను. ఈ విధంగా చరిత్రపరంగా ఈ చట్టము క్రింద దైవ మార్గములో ఖైదీగా వుండి కష్టములను భరించు అనుగ్రహము పొందిన మొదటి అహ్మదీ వీరు. అనంతరం సెషన్ కోర్ట్ వారి పక్షమున తీర్పు వెలవడించింది. కాని వ్యతిరేకులు హైకోర్టులో అప్పీలు చేయగా హైకోర్టు చీఫ్ జస్టిస్ అబ్దుల్ మజీద్ ప్రవక్త అవమాన ఈ వాజ్యములో వారి బెయిల్‌ను రద్దు చేసెను. వారికి శిక్ష ఇప్పించుటకు వ్యతిరేకులు అప్పుడు సాధ్యమైనంత వరకు చాలా ప్రయత్నములు చేసిరి. ఆంగ్లము, ఉర్దులో కరపత్రములు పంచి పెట్టిరి. చాలా అవమానకరమైన పదములు వారి కొరకు ఉపయోగించిరి. సారాంశమేమనగా చౌధ్రి హబీబుల్లాహ్ మజ్‌హర్ గారు చాలా ధైర్యము, వీరత్వముతో ఈ కాలమును అల్లాహ్ తఆలా ఇష్టము మేరకు గడుపుతు కారాగార కష్టములను భరించిరి. అనంతరం అల్లాహ్ తఆలా పరోక్ష అవకాశములు కల్పించి కొన్ని నెలల్లోనే వారి విడుదలకు ఏర్పాట్లు చేసెను. వారు ప్రతి రోజు తప్పక తహజ్జుద్, ఐదు పూటల నమాజ్ సలుపేవారు. చివరి శ్వాస వరకు పిల్లలకు కూడ నమాజ్ చదవాలని ఆదేశించేవారు. అందరితో కలిసి మెలిసి వుండేవారు, ఎంతో నరాడంబరులు, ఖిలాఫత్ అభిమాని, నిజమైన విధేయులు. ఉపన్యాసములు, ఖుత్బాలను క్రమం తప్పకుండా వినేవారు. అన్ని పనులను విడిచి ఇక్కడ కూర్చొని ఖుత్బా వినాలని ఖుత్బా సమయమున కుటుంబ సభ్యులందరికి సూచించేవారు. అల్లాహ్ తఆలా కృపానుసారము 1/9 తొమ్మిదవ వంతు వసియ్యత్ చేసిరి. వీరి జ్ఞాపకార్థం భార్య రుఖయ్యహ్ బేగంతో పాటు ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు. వీరి కుమారుడు హసీబ్ అహ్మద్ మురబ్బి జమాఅత్‌గా వున్నారు. ఆంగ్ల శాఖ ఫజ్లె ఉమర్ ఫౌండేషన్‌లో సేవలందిస్తున్నారు. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యహరించుగాక! వారి సంతానము కూడ వారి సత్కార్యములను కొనసాగించుటకు అనుగ్రహించుగాక!

మరో జనాజ గౌ॥ ఖలీఫా బషీరుద్దీన్ అహ్మద్ గారిది. 30 నవంబర్ తేదీన 86 సం॥ల వయసులో మృతి చెందారు. إِنَّا لِلّٰهِ وَإِنَّا إِلَيْهِ رَاجِعُونَ భారత దేశములోని పట్టణము ఫిరోజ్‌పూర్‌లో వీరు జన్మించిరి. వీరు డా॥ ఖలీఫా తఖియుద్దీన్ గారి కుమారులు. హజ్రత్ డా॥ ఖలీఫా రషీదుద్దీన్ గారి మనుమలు. డా॥ ఖలీఫా రషీదుద్దీన్ గారు హజ్రత్ ఉమ్మె నాసిర్ అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని మొదటి సతీమణి తండ్రి గారు. హజ్రత్ ఖలీఫా రషీదుద్దీన్ గారి ఆర్థిక త్యాగముల గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం చాలా ప్రశంసనీయ పదములు వ్రాశారు. ఏది ఏమైనప్పటికి వీరు వారి సంతానమునకు చెందినవారు. జమాఅత్ పనులలో కూడ పాల్గొనేవారు. అహ్మదియేతరులను తమ ఇంటికి పిలిపించి ప్రచారము చేసేవారు. 1998 సం॥లో స్వీడన్ తిరిగి వెళ్ళిపోయిరి. అనగా వివిధ ప్రాంతములలో నివాసముంటు చివరికి స్వీడన్ వెళ్ళిపోయిరి. 1998 సం॥లో అక్కడ వీరికి గుండె నొప్పి వచ్చెను. ఆరోగ్యము పొందిన తర్వాత మస్జిద్ పనులలో నిమగ్నమైరి, ప్రచార కార్యదర్శిగా వుండిరి. భార్య, పిల్లలతో కలిసి ప్రతి సంవత్సరం ఇక్కడికి యు.కె. జల్సకు వచ్చేవారు. వీరి జ్ఞాపకార్థం భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులున్నారు. వీరి భార్య ఆంగ్ల జాతీయులు. క్రైస్తవము నుండి అహ్మదీయులైరి. కాని నాగరికతకు అనుగుణంగా దుస్తులు ధరించేవారు. ముసుగును తప్పక పాటించేవారు. ఎంతో సాధారణ జీవితము గడిపేవారు. ధార్మిక బోధన నేర్చుకోవాలనే కుతూహలము వారికి వుండెను. దానిని పాటించుటకు పూర్తిగా కృషి చేసేవారు. అల్లాహ్ వారి విశ్వాసము, నమ్మకమును పెంచుగాక! వారి సంతానము కూడ వారి పుణ్యములను కొనసాగించు గాక! అల్లాహ్ తఆలా మృతునితో కరుణ, క్షమాగుణముతో వ్యవహరించుగాక!

| ఇమామ్ వాఖ్యములు | “ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాదించరు” (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda,
Dist: West Godawari (Andhra Pradesh)

మరో జనాజ గౌ॥ అమీనా అహ్మద్ గారిది. వీరు ఖలీఫా రఫీవుద్దీన్ గారి సతీమణి. అక్టోబర్ 19న మృతి చెందిరి. إِنَّا لِلّٰهِ وَإِنَّا إِلَيْهِ رَاجِعُونَ వీరు గయానా నివాసురాలు. గయానాలోని ప్రముఖ ముస్లిం వ్యాపార కుటుంబములో 1940 సం॥లో వీరు జన్మించిరి. లండన్‌లో విద్యార్థి దశలో వున్నప్పుడు అహ్మదియ్యత్ స్వీకరించిరి. అప్పుడే వారి వివాహము కీ॥శే॥ ఆర్దరీ అహ్మద్ గారితో అయినది. వారు డాక్టర్ ఖలీఫా తఖియుద్దీన్ గారి కుమారులు. హజ్రత్ ఖలీఫా రషీదుద్దీన్ గారి సంతానమునకు చెందినవారు. మృతురాలు సహానుభూతిపరులు, ప్రజల అవసరాలను తీర్చేవారు, అతిథి మర్యాదలు చేసేవారు. నమాజులను క్రమం తప్పకుండా సలుపేవారు. వారెల్లప్పుడు తమ నమాజుల పట్ల వ్యాకులత చెందేవారు. ఆరోగ్యము మంచిగా లేకున్నను తహజ్జుద్ నమాజ్ సలుపేవారు. ప్రతి రోజు పవిత్ర ఖుర్‌ఆన్ పఠించేవారు. ఆరోగ్యము మంచిగా లేకున్నను, క్యాన్సర్ వ్యాధి సోకినను ఇంగ్లాండ్‌లో జరిగే ప్రతి జల్సలో పాల్గొన్నారు. దుఆలపై గట్టి నమ్మకముండెను. ఖిలాఫత్ పట్ల విధేయత, వినయముతో కూడిన సంబంధమును ఎల్లప్పుడు నెరిపిరి. నన్ను కలిసినప్పుడల్లా చాలా వినయముతో కలిసేవారు, దుఆ కొరకు చెప్పేవారు. అల్లాహ్ తఆలా వారితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగా! జమాఅత్‌తో దృఢమైన సంబంధము కలిగి వుండుటకు వారి సంతానమును కూడ అనుగ్రహించుగాక!

--- ఖుత్బా సానియా ---

ప్రియతమ నాయకులు, ప్రవక్తల యజమాని మరియు మానవుల ఉత్తముడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా భవిష్యవాణి చేశారు. ముస్లిములపై ఇటువంటి కాలం కూడ వచ్చును. విశ్వాసం ఆకాశ నక్షత్రములపైకి వెళ్ళినప్పుడు అనగా భూమి విశ్వాసంతో ఖాళి అయిపోవును. ధర్మము రెండు వర్గములలో విభజించుకపోవును. ప్రతి విధమైన చెడు వాటిలో ఏర్పడును. పండితుల పరిస్థితి వారు ప్రజల సన్మార్గమునకు బదులుగా వారి దుర్మార్గపు వారిలో ఆశాంతి, ఉపద్రవము రేకెత్తించుటకు మరియు వారి మధ్య హత్య ఉద్దాంతములకు కారణమయ్యేంతగా దిగజారిపోవును. కాని దీనితో పాటు వారు (స) ధర్మమునకు శుభవార్తను కూడ ఇలా ప్రస్తావించారు. దాని వసంత దినములు కూడ ఖచ్చితముగా తిరిగి వచ్చును. ఆకాలము ఇమామే మహ్ది మరియు మసీహ్ మౌవూద్ కాలమై ఉండును. అప్పుడు విశ్వాసంను మళ్ళీ భూమిపై స్థిరపర్చుడం జరుగును. వారు (స) ఇలా ఉపదేశించారు. ఖైఫ అన్‌తుం ఇజా నజల ఈసా ఇబ్నే మరియమ ఫీకుమ్ వ ఇమామకుం మిన్‌కుం.

హజ్రత్ అబూహురైర (రజి) ఉల్లేఖనం ప్రకారము ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు. మీలో ఇబ్నే మరియం అవతరించినప్పుడు మీ పరిస్థితి ఏమై ఉండును. వారు మీకు ఇమామ్ అయి ఉండును. మీలో నుండి అయ్యి ఉండును. అన్ని వర్గములు ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ భవిష్యవాణి ఇంకా పూర్తి కాలేదని అంటున్నాయి. కాని జమాఅతే అహ్మదియ్య హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానిని మసీహ్ మౌవూద్ మరియు మహ్ది మౌవూద్ రూపంలో పూర్తి చెందినదని సంపూర్ణముగా విశ్వసిస్తుంది.

సయ్యిద్నా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాంను అల్లాహ్ తాలా ఈ కాలపు ఇమాం మసీహ్ మరియు మహ్దిగా చేసి అవతరింపజేశాడు. కొన్ని వందల సంవత్సరాల ఒక పొడి సంవత్సరము తరువాత ఒక సంవత్సరము ఒక ప్రవక్త తన ముఖమును చూపించాడు. కాని దాసులపై విచారము! ఏమనగా ఎప్పుడు కూడ వారి వద్దకు ఎవరైన అల్లాహ్ ప్రవక్త వచ్చినప్పుడు వారు వారిని హేళన చేశారు. మన వ్యతిరేకులు ప్రపంచ వ్యతిరేకతను హేళన మరియు ఎగతాళిని హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మౌవూద్‌ను అబద్దీకుడు అయ్యే చిహ్నాముగా చేస్తున్నారు. కాని దేవుడు వాటిని మరి వారి యొక్క నిజాయితికి చిహ్నాముగా చేస్తున్నాడు.

**నూరుల్ ఇస్లాం శాఖ:**
**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవితంలో వ్యతిరేకులు తమరిపై అసత్య నిరాధారమైన కేసులను వేసి చట్టపు చట్రంలో ఇరికించెందుకు అనేక విధాలుగా ప్రయత్నించినప్పటికి అల్లాహ్ తాలా అనుగ్రహంతో తమరు నిర్దోషిగా రావడం జరిగింది.

తమరి (అ) పై వ్యతిరేకుల వైపు నుండి వ్యాజ్యములు (కేసులు) వేయడం జరిగినది. ఈ కేసులు తమరి సత్యమునకు నిదర్శనములే. ఈ కేసులను గురించి సంక్షిప్త వివరణ మీ ముందుంచడం జరుగుతుంది.

1877 సం॥లో తమరి (అ)కి వ్యతిరేకముగా రవ్యారామ్ అనే క్రైస్తవుడు వ్యాజ్యమును వేయడం జరిగింది. ఈ వ్యాజ్యము తమరిపై మొదటిది. తమరు ఇస్లాం ప్రచారమునకై కలముతో యుద్ధము చేస్తున్న కాలమది. ఇస్లాం సత్యమును గురించి అనేక వ్యాసములను వ్రాసి పుస్తక రూపంలో ప్రచురించేవారు. తమరు ఇస్లాం బోధనలను సమర్థిస్తూ ఒక వ్యాసమును వ్రాసి ప్రచురణ నిమిత్తము అమృత్‌సర్‌లోని ప్రెస్ కు ప్యాకెట్ రూపంలో పంపుతూ అందులో ప్రచురించమని కోరుతూ ఒక లెటర్ వ్రాయడం జరిగినది. ప్రెస్ యజమాని రెల్యా రామ్ అమృత్‌సర్‌లోని క్రైస్తవ మత మిషన్ సానుభూతి పరునిగా పేరు. అతడు ఆవేశంతో ఇదే అదనుగా భావించి పోస్ట్ చట్టం ప్రకారం ప్యాకెట్‌లో లేటర్ పెట్టడం నెరమని అందుకు ఐదు వందల రూపాయలు జరిమానా లేదా (6) నెలల వరకు జైలు ఖైదిగా శిక్ష అనుభవించాలి. ఈ విషయమును గురించి ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారికి తెలియదు.

రేల్యా రామ్ పిర్యాదు దారునిగా పోస్టాఫీస్ అధికారుల వావరా హుజూర్(అ)పై కోర్టులో కేసును నమోద్ చేసారు. హుజూర్ (అ) కోర్టులో కేసు నమోదును గురించి తెలియక ముందే రెల్యా రామ్ ఒకపామును తమరిని కాటు వేయుట కొరకు పంపడం మరియు తమరు ఆ పామును చేపను వలె కాల్చి తిరిగి పంపివేసినట్లు అల్లాహ్ తాలా స్వప్నములో తమరికి తెలిపెను. ఈ నేరము కారణంగా హుజూర్(అ) గుర్‌దాస్ పూర్ జిల్లాలో వివరణ కొరడం జరిగింది. ఈ కేసును గురించి అనేక మంది న్యాయవాదుల నుండి సలహాలు కోరగా ప్రతి ఒక్కరు ఈ కేసు నుండి నిర్దోషిగా బయట పడాలంటే ఆ ప్యాకెట్‌లో ఉత్తరం నేను పెట్టలేదని అబద్దము చెప్పడం తప్ప మరే మార్గం లేదని సూచించారు. తమరు (అ) న్యాయవాదులందరికి ఎట్టి పరిస్థితులలో అబద్దం చెప్పడం కుదరదన్నారు.

హజ్రత్ మసీహ్‌మౌవూద్ (అ)తరుపు న్యాయవాది షేక్ అలీ అహ్మద్ సాహెబ్ తెలుపుతూ నేను ఆ ప్యాకెట్‌లో ఉత్తరం పెట్టలేదని చెప్పుమని తమరిని అనేక మార్లు విన్నపించిన, బ్రతిమాలినా ఫలితం అత్యంత దారుణంగా ఉంటుందని, వంశ ప్రతిష్ట పరువు పోతుందని భయపెట్టినా సరే నిరాకరించేవారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారిని పోస్టాపీస్‌కు చెందిన అధికారి కోర్టులో హాజరైన తర్వాత జడ్జీ హుజూర్ (అ) గారిని ఆ ప్యాకెట్‌లో ఉత్తరం మీరే పెట్టినారా అని అడగగా హుజూర్ (అ) వెంటనే ఆ ఉత్తరం నాదే. ప్యాకెట్ కూడ నాదే. కాని అందులో ఉత్తరాన్ని మాత్రం ప్యాకెట్ నుండి వేరు అని అనుకోలేదు. ప్రభుత్వాన్ని నష్టపరచడం నా ఉద్దేశముకాదు. జడ్జీ ఆ మాటలు విన్న వెంటనే అల్లాహ్ తాలా ఆ బ్రిటీష్ న్యాయమూర్తి హృదయాన్ని హుజూర్(అ) వైపు మళ్ళించడం జరిగినది. పోస్టాఫీస్ అఫీసర్ హుజూం (అ) గారికి వ్యతిరేకంగా ఎంత అరచిన అ న్యాయమూర్తి నో నో అంటూ అతని మాటలను నిరకారిస్తూ కేసును రద్దు చేయడం జరిగినది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కోర్టు గది నుండి బయటకు వచ్చిన వెంటనే సత్యంపై స్థిరంగా ఉన్నందుకు కలిగిన అనుగ్రహము విజయమును గుర్తుకు చేస్తు దైవానికి కృతజ్ఞత తెలిపినారు.

హుజూర్ (అ) ఈ కేసుకు ముందే స్వప్నములో ఒక వ్యక్తి హుజూర్ (అ) టోపిని తోలిగించుట కొరకు తన చేతితో ప్రయత్నించగా హుజూర్ (అ) వారితో ఏమి చేస్తున్నావు అని అడగగా అతను ఆ టోపిని తమరి (అ) తలపైనే వదులుతూ మంచిది, మంచిది అనుచూ వెళ్ళిపోతాడు.

హుజూర్ (అ) తరుపు న్యాయవాది ఎలగైనా శిక్షపడుతుందని భావించి కోర్టు నుండి వెళ్ళిపోయి తీర్పును విని ఆశ్చర్యాన్ని వ్యక్త పరుస్తూ తమ జీవితాంతం హుజూర్ గారి అభిమానిగా ఉన్నారు.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి మెదటి. పేజి 146)

అహ్మదియ్య చరిత్రలో 1897 సంవత్సరము ఎల్లప్పుడు గుర్తుంచుకోదిగనది ఈ సంవత్సరంలో పండిత్ లేఖ్రాం హత్య జరిగినందున ప్రతత్యర్థుల వ్యతిరేకత వాతవరణం తీవ్ర స్థాయికి చేరుకున్నది. క్రైస్తవ పండితులు ఇదే అదునుగా భావించి భయంకరమైన పన్నాగాలతో హజ్రత్ అఖ్దస్ (అ)ను కేసులో ఇరికించడానికి అవకాశం దొరికిందనుకున్నారు. జంగే ముఖద్దస్ పోటి (అమృత్‌సర్ లోహజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరియు అబ్దుల్లాహ్ ఆథమ్ మధ్య జరిగిన రాత పూర్వక పోటి)లో క్రైస్తవులకు అతి ఘోరమైన ఓటమిని చవి చూడవలసి నందున ఇది వారిని ఉద్రేకతకు గురి చేసినది. ఫలితముగా క్రైస్తవ పండితులు అవకాశం దొరికితే ప్రతికారం తీర్చుకొనుట కొరకు ఎదురు చూడసాగిరి. అదే సమయంలో వారి వద్దకు ఒక పోకిరి యువకుడు పేరు అబ్దుల్ హమీద్ చేరుకొనెను. ఇతను ముస్లిం నుండి క్రైస్తవునిగా మారి మళ్ళి హిందువుగా , మళ్ళి ముస్లింగా మారిన స్థితిలో ఖాదియాన్ కూడ వచ్చెను. హుజూర్(అ) చేతిలో బైత్ చేయుటకు సిద్ధమైనను హుజూర్ నిరాకరించెను. అందువలన అతను నిరాశతో ఖాదియాన్ నుండి తిరిగి వెళ్ళిన తర్వాత క్రైస్తవుల మత గురువు ఫాదర్ హెన్రి మార్టిన్ క్లార్క్ వద్దకు చేరుకొని నేను ఖాదియాన్ నుండి ఇక్కడకు చేరుకున్నాను. నేను హిందు నుండి ముస్లింగా మారి ప్రస్తుతం క్రైస్తవునిగా మారుదాం అనుకుంటున్నానని అబ్దుల్ హమీద్ నోట వెంట ఖాదియాన్ నుండి రావడం అనే మాట వినగానే చాలా తెలివిగా ఒక పథకం ప్రకారం అతన్ని ఎరగా వాడుకొని హుజూర్ (అ) పైన హత్య కేసు నమోద్ చేయాలని పన్నాగం పన్నిరి. క్రైస్తవ మత గురువులు అబ్దుల్ హమీద్‌ను నిన్ను మిర్జా గులాం అహ్మద్ (అ) డా, మార్టన్ క్లర్క్‌ను హత్య చేయడానికి పంపించాడాని చెప్పాలని ఒత్తిడి తేవడం జరిగినది.

క్రైస్తవ మత గురువుల ఒత్తిడి మేరకు తప్పని సరి పరిస్థితులలో అబ్దుల్ హమీద్ వారు చెప్పిన విధముగా వారికి అనుకూలంగా ఒక ప్రకటన రాసెను. దానిపై ఏనమిది మంది ఫాదర్లు సాక్షి సంతకం చేసారు. క్రైస్తవ ఫాదర్లు అబ్దుల్ హమీద్‌ను నిన్ను మార్టన్ క్లర్క్‌ను మతమార్చాడానికి పంపాడని కాని నేను మార్టెన్ క్లర్క్‌ను చూడగానే నా ఉద్దేశం మారిపోయినదని కోర్టులో తెలపాలని అనిరి. ఫాదర్ మార్టిన్ క్లర్క్ ఈ వ్యాజ్యమును గురించి అబ్దుల్ హమీద్‌ను తన వెంట అమృతసర్ జిల్లా మెజిస్ట్రేట్ కోర్టులోకి తీసుకవెళ్ళి సెక్షన్ 107 క్రింద కేసు నమోదు చేయించిరి. అలాగే అబ్దుల్ హమీద్‌కు ముందుగానే ఏవైతే నేర్పించారో అవే మాటలను మార్టెన్ క్లర్క్ రాత పూర్వకంగా కోర్టులో ప్రవేశపెట్టిరి. కేసు చాలా సున్నితమైనదిగా భావించి, పిటీషన్ వేసినది తన మతానికే

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All..Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 04 FEB 2021 Issue No. 05.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

చెందిన వారైనందున జిల్లా మెజిస్ట్రేట్ అమృత్‌సర్ విచారణను వెంటనే క్రిమినల్ సెక్షన్ 114 క్రింద హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పై అరెస్టు వారెంట్ జారి చేసిరి. ఈ కోర్టులో విచారణ తర్వాత శత్రువులు అబ్దుల్ హమీద్‌ను తదుపరి విచారణ కొరకు సిద్దం చేయుటకై సన్నాహాలలో భాగంగా ముహమ్మద్ హుస్సేన్ బటాల్వి సేవలను వినియోగించుకొనిరి. ఫలితంగా శత్రువులు మిర్జా సాహెబ్‌ను హత్య కేసులో శిక్షపడుతుందని పరస్పర సంతోషాన్ని వ్యక్తపరిచిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారికి ఈ కేసును గురించి ఎటువంటి సమాచారం లేదు. దేవుని దయ వలన జారి చేయబడిన వారెంటు పేపర్లు ఎక్కడో అదృశ్యమైనవి. కొన్ని రోజుల తర్వాత జిల్లా మెజిస్ట్రేట్‌కు జారి చేసిన ఉత్తర్వు చట్టానికి వ్యతిరేకమైనదని జిల్లా అమృత్‌సర్ మెజిస్ట్రేట్ ఏ దోషిపై కూడ వారెంట్ చేయు అనుమతి లేనందున కేసును అమృత్‌సర్ నుండి గుర్‌దాస్ పూర్ తరలించిరి. గుర్‌దాస్ పూర్ నుండి హత్రజ్ అఖ్దస్ (అ) పేరుపై నోటిసు జారి అయినది. 10 ఆగష్టు 1898న డిప్యూటి కమీషన్ ఆధీనంలో హజరు కావాలని తెలిపిరి. అదే రోజు ఉదయం బటాల వెళ్ళిరి. ప్రయాణంలో కేసును గురించి ప్రస్తావన జరిగినప్పుడు తమకు ముందుగానే అల్లాహ్ తలా వైపు నుండి దీనిని గురించి వార్త అందినదని, దైవానుగ్రహం సహాయం కొరకు ఎదురు చూస్తున్నామని అందుకొరకే దేవుని భవిష్యవాణి వచ్చినందున మేము సంతోషంగా ఉన్నామని తుది ఫలితం ఎంత గొప్పగా ఉండునని సన్నిహితులకు ఎలాంటి భయానికి గురవలిసిన అవసరం లేదని తెలిపిరి.

(కితాబుల్ బరియ్యా ప్రచురణ 1, పుట 237).

క్రైస్తవులతో ఆర్యులు కూడ కలిసారని అలాగే మౌల్వి ముహమ్మద్ హుస్సేన్ బటాల్వి కూడ వారితోనే ఉన్నాడని ప్రస్తావన వచ్చినది. హుజూర్ గారు తెలిపిన దేమనగా, " మనతో దేవుడు ఉన్నాడు వారితో లేడు. అల్లాహ్ తాలా తన నిర్ణయాన్ని మనకు తెలియజేసి యున్నాడు. మనం అల్లాహ్‌పై నమ్మకము కలిగి యున్నాము. ఒకవేళ ప్రపంచమంత ఈ వ్యాజ్యములో మనకు వ్యతిరేకమైనను అణువంతైన బాధ కలగదు. అల్లాహ్ తాలా వైపు నుండి శుభవార్త అందిన తర్వాత కూడ అనుమానించినట్లయితే అది తప్పే అవుతుంది.

(హయాతే అహ్మద్ సంపుటి 4, పేజి 597-598).

హజ్రత్ అఖ్దస్ తమ భవదీయులతో పాటు బటాలలోని తపాలా బంగ్లా చేరి కోర్టు రూమ్‌లో అసీనులైరి. తమరి కొరకు డిప్యూటి కమీషనర్ విలియం మాన్టింగ్ డగ్లస్ సాహెబ్ కుర్చిని ఏర్పాటు చేసిరి. కోర్టు బయట వ్యతిరేకుల సమూహంతో పాటు మౌల్వీ ముహ్మద్ హుస్సేన్ బటాల్వి చేరుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి చేతికి సంకెళ్ళు పడతాయని సంతోషంతో వేచి చూడసాగిరి. కొంత మంది సాక్షులను ప్రవేశ పెట్టిన తర్వాత తాము స్వయంగా సాక్షము చెప్పుట కొరకు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ కోర్టు ప్రాంగణంలో ప్రవేశించిరి. కాలి కుర్చి కొరకు చూడసాగిరి. న్యాయమూర్తిని ఉద్దేశించి హుజూర్ కుర్చి అని అడిగెను. డిప్యూటి కమీషనర్ రాజగులాం హైదర్ ఖాన్ సాహెబ్ కొర్టు అధికారిని మౌల్వీ సాహెబ్ గారికి అదికారుల ముందు కుర్చి లబించునా లేదా ? అని అడగగా వారు జాబితాను పరిశీలించి ఇందులో వీరి పేరు లేదని తెలిపిరి. దీనిపై డిప్యూటి కమీషనర్ స్పందించి మీకు ప్రభుత్వం తరపు కుర్చిని కేటాయించలేదని, నిల్చొని సాక్ష్యము చెప్పమని తెలిపిరి. మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ తమ సాక్ష్యములో సాధ్యమైనంత వరకు వీలైనన్ని నిందలు మిర్జా సాహెబ్‌పై వేసిరి.

మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ సాక్ష్యం తర్వాత కోర్టు నుండి బయటకు వచ్చి ఆవరణలో ఉన్న కాలి కుర్చి పై ఆసీనులైరి. కెప్టెన్ పోలీస్ నుండి అనుమతి లేదని అక్కడున్న కానిస్టేబుల్ వారిని కూర్చి నుండి లేపెను. అక్కడ నుండి మౌల్వీ సాహెబ్ దగ్గరున్న బట్టల మూటపై కూర్చోసాగిరి. బట్టల యజమాని వారు కూర్చునేలోపు ఒక ముస్లిం అయి పచ్చి అబద్దాలు చెప్పావని, దయ చేసి మా వస్త్రాలను అపవిత్రం చేయకని అనసాగిరి. మౌల్వీ నూరొద్దిన్ సాహెబ్ (మొదటి ఉత్తరాధికారి ) నిల్చోని మౌల్వీ సాహెబ్ చెయ్యి పట్టుకొని మీరు మా వద్ద కూర్చోండని వారితో పాటు కూర్చోబెట్టుకొనిరి. అబ్దుల్ హమీద్ సాక్ష్యము వివరణ ఇచ్చిన తర్వాత మిష్టర్ డగ్లస్ అబ్దుల్ హమీద్ సాక్ష్యం, ముహమ్మద్ ముస్సేన్ బటాల్వీ సాక్ష్యముపై ఆధారపడి యున్నదని గుర్తించిరి.

వాదనల అనంతరం ఇంకా తీర్పు వెలవడక ముందే కోర్టు ముగిసింది. డిప్యూటి కమిషనర్ సాహెబ్ దగ్గర నుండి వ్యాజ్య పత్రాలు తీసుకోను అధికారి రాజ గులాం హైదర్ ఖాన్ తెలుపుతూ నేను మిష్టర్ విలియం డగ్లస్‌ను తీవ్ర ఆందోళనలో ఉండుట గమనించితిని. కారణమడగగా వారు నేను మిర్జా గారి ముఖం చూసినప్పటి నుండి ఒక దేవదూత మిర్జా సాహెబ్ వైపు చేయి చూపుతూ ఈ యన దోషి కాదని చేబుతున్నది. వారిని పరిశీలిస్తే తప్పులేదని తెలుస్తుంది. కోర్టు వాదనలు ముగిసిన తర్వాత కూడ ఈ పని నేను చేయలేదని ఈ ఆరోపణలు అసత్యమని మిర్జా సాహెబ్ ముఖం నాతో చెబుతున్నట్లు కనిపిస్తుంది. ఈ పరిస్థితి నన్ను అయోమయానికి గురి చేసిందని తెలిపిరి. దీనిపై డిస్ట్రిక్ సూపరిండెంట్ పోలీస్ మిష్టర్ లెమన్ చంద్ సాహెబ్ స్పందించి సాక్షిని మీరు ఫాదర్ల దగ్గర ఉంచుట తప్పిదమే. వారు సాక్షికి ఏమి నేర్పితే అదే అతను ఇక్కడ చెప్పును. వెంటనే మిష్టర్ డగ్లస్ అబ్దుల్ హమీద్‌ను కస్టడిలోకి తీసుకోవాలని ఆదేశించిరి. ప్రత్యర్ధులు అబ్దుల్ హమీద్‌కు తన ప్రకటనకు కట్టుబడి ఉండాలని తన ప్రకటనను మార్చవద్దని తెలిపిరి. కాని మాస్టర్ లెమన్ చంద్ సాహెబ్ అబ్దుల్ హమీద్‌ను ఉద్దేశించి అనవసరముగా సమయాన్ని వృధా చేయవద్దని వాస్తవాన్ని తెలియజేయాలని తెలిపిరి. ఆ వెంటనే అబ్దుల్ హమీద్ కాళ్ళపై పడి ఏడుస్తూ మొత్తం జరిగినది కోర్టుకు వెల్లడించెను. తన సాక్ష్యము తిరిగి రాయడం జరిగింది. ఇంత వరకు జరిగినదంతా కుట్రలో భాగమని స్పష్టముగా ఇంతకు ముందు నేను చెప్పిన మాటలు నేర్పించడం వలనే ఒత్తిడి చేయడం వలనే చెప్పడం జరిగినదని వివరణ ఇవ్వడం జరిగినది.

20 ఆగష్టున మళ్ళీ కోర్టు విచారణ జరిగెను. అబ్దుల్ హమీద్ ప్రభుత్వ సాక్షి వలే కోర్టులో వాస్తవికతను బయట పెట్టిన సందర్భములో ఫాదర్లు మరియు వారి సహచరుల కాళ్ళ క్రింద భూమి లేకుండా పోయిన పనైనది. ఫాదర్ మార్టిన్ క్లర్క్ కూడ తమ తుది వివరణలో తన అమాయకత్వాన్ని ప్రదర్శించడానికి అటు ఇటు చూస్తూ అసలు విషయం బయట పడినందున ఏమి చేయలేక నిలుచుండిరి.

23 ఆగష్టు 1897నమిష్టర్ విలియం మానిటిగో డగ్లస్ హజ్రత్ అఖ్దస్ (అ)ను పూర్తిగా నిర్దోషిగా తీర్పునిస్తూ కేసుకు సంభందించినంత వరకు గులాం అహ్మద్‌కు సంభందించి శాంతి భద్రతల భాద్యత పూర్తిగా మార్టిన్ క్లర్క్ స్వయంగా వహించవలసి ఉన్నదని తీర్పునిస్తూ నిర్ధోషిగా విడుదల చేయడం జరుగుతుందని తెలిపినారు. తీర్పు ఆనంతరం మార్టిన్ క్లర్క్ నిండు సభలో నవ్వుతూ హుజూర్ (అ) శుభాకాంక్షలు తెలియజేసిరి. ఇప్పుడు మీరు మార్టిన్ క్లార్క్‌పై వ్యాజ్యము వేయవచ్చునని అనగా నేను ఎలాంటి వ్యాజ్యము వేయదలచుకోలేదని నా వ్యాజ్యము ఆకాశంపైనే నని విశ్వాస భరితమైన సమాధానమిచ్చిరి.

(హయాతే అహ్మద్ , సంపుటి 4, పేజి 602)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz